పెన్ పవర్
తెలంగాణ రౌండప్




# అధికారం..! నిర్మాణం..!

## సీజ్ చేస్తారు..! కూల్చేస్తారు..! మళ్ళీ కట్టుకోనిస్తారు..! ఇవి చర్యలేనా..?

- అక్రమ నిర్మాణాల్లో కనిపించని మార్పులు, దుండిగల్‌లో నిర్మాణ చట్టాలు నిర్వీర్యం..?
- ఇంతకీ టౌన్‌ప్లానింగ్ చర్యలు తీసుకుంటున్నట్టా..? తీసుకోనట్టా..?
- తూ తూ మంత్రం చర్యలంటూ విమర్శలు.. అక్కడ చక్రం తిప్పేది చైన్‌మెన్‌లు..?

రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ భవనం.. సీజ్ చేసి కూల్చినది.. మళ్ళీ నిర్మాణం..




- దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పట్టణ ప్రణాళికలో అక్రమ నిర్మాణాల పరంపర..
- నోటీసులు.. సీజింగ్‌లు.. మొక్కుబడి కూల్చివేతలు..?అంతా తాత్కాలికమే..
- భవనాలు మాత్రం యథావిధిగా పూర్తవుతున్నాయన్న విమర్శలు..
- టిజి-బిపాస్, బిల్డ్‌నవ్ నిబంధనల ఉల్లంఘన ఇంత సులువైపోయాయా..?
- సీజ్‌చేసిన నిర్మాణాల వద్ద ఫోజులిచ్చిన అధికారులు, తర్వాత కమిట్‌మెంట్‌లు..?
- అవినీతి ఆరోపణలతో తొలగించిన చైన్‌మెన్‌లలో ఒకరికి మళ్లీ ప్రాధాన్యత..!
- చైన్‌మెన్‌కి అవకాశం కల్పించిన మాజీ డిప్యూటీ కమిషనర్‌పై విమర్శలు..

దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ విభాగంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు కేవలం నివేదికలకే పరిమితం అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. నోటీసులు, సీజింగ్‌లు, మొక్కుబడి కూల్చివేతలు.. ఇవన్నీ కేవలం పైఅధికారులకు చూపించుకోవడానికే మాత్రమేనని తేటతెల్లం అయింది.. అదే నిర్మాణాలు పూర్తి కావడం వెనుక ఆంతర్యం..? 'అధికారులు-చైన్‌మెన్‌లు', అక్రమార్కులతో చేతులు కలిపి నిబంధనలకు తిలోదకాలు వదులుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. నేటి 'పెన్ పవర్' దినపత్రికలో వచ్చిన వార్తలోని ఏ ఒక్క నిర్మాణం అయినా.. సక్రమంగా ఉందని దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ అధికారులు ధైర్యంగా చెప్పగలరా..? సమాధానం చెప్పలేని కొందరు అవినీతి అధికారులు, ఫోన్‌లు బ్లాక్ చేసి, వార్తా కథనాలు ఆపలేరు.. అధికారులు ఎవరు విధుల్లో ఉన్నా.. ప్రశ్నించడం మా హక్కు.

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 8:

-4లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
'ఐదు రోజులకు'
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీసులో ఏసీబీ సోదాలు...

### భారీగా అవకతవకలు గుర్తింపు..




**హైదరాబాద్ పెన్ పవర్:** మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీసులో సోదాలు నిర్వహించారు ఏసీబీ అధికారులు. శుక్రవారం ( మే 8 ) నిర్వహించిన ఈ సోదాల్లో భారీగా అవకతవకలు బయటపడ్డాయి.ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి... రూ. 24.86 కోట్ల పన్ను అంచనాకు గానూ వసూలైంది కేవలం రూ. 9.17 కోట్లు మాత్రమేనని గుర్తించారు అధికారులు.1783 షాపుల పన్నులో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు గుర్తించారు అధికారులు. పన్నుల విషయంలో 54 ఫిర్యాదులు వచ్చినా అధికారులు స్పందించలేదని.. టౌన్ ప్లానింగ్ విభాగం నోటీసులకే పరిమితమైందని తెలిపారు అధికారులు.పోర్టల్‌లో ఎంట్రీ లేకపోవడంతో 1,820 పెన్షన్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని.. వందలాది జనన-మరణ ధృవపత్రాల జారీలో తీవ్ర జాప్యం జరిగినట్లు గుర్తించారు. బిల్డింగ్ పర్మిషన్లు,మ్యూటేషన్ దరఖాస్తుల్లో లెక్కలకు,రికార్డులకు పొంతన లేదని తెలిపారు అధికారులు. 4వేల 638 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని.. సుమారు రూ. 15 కోట్ల ఆదాయం

-5 లో

## కృష్ణానగర్ వరద సమస్యకు నెల రోజుల్లో పరిష్కారం చూపిస్తా

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హెల్స్ వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా తక్కువే...చిన్నపాటి వర్షానికే రోడ్ల మీద డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ వరదను తలపిస్తుంటుంది. ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై ఫోకస్ పెట్టింది హైడ్రా. కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది

-5 లో

## మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలి

### కలెక్టర్లకు పూర్తి అధికారాలు

### మంత్రి తుమ్మల



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దీనిపై జిల్లా కలెక్టర్లకు పూర్తి అధికారాలు ఇస్తున్నామని,

-5 లో

# అధికారం..! నిర్మాణం..!

## సీజ్ చేస్తారు..! కూల్చేస్తారు..! మళ్ళీ కట్టుకోనిస్తారు..! ఇవి చర్యలేనా..?




నర్సాపూర్ హైవేపై అనుమతుల్లేని అక్రమ షెడ్డు నిర్మాణం..



అక్రమ సెల్లార్ తోపాటు అదనపు అంతస్తుల అక్రమ కట్టడాలు..




టెక్ మహీంద్రా ఎదురుగా పర్మిషన్ 2 అంతస్తులు.. అదనంగా 3 అంతస్తులు.. సెట్‌బ్యాకులు జీరో, పార్కింగ్ కబ్జా..





గండిమైసమ్మలో ఈ నిర్మాణం ప్రస్తుతం కమర్షియల్ కాంప్లెక్స్‌గా సిద్ధం..

**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయాల్లోని పలు టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో, శాశ్వత చర్యలకు అవకాశమే లేదా..? అన్న ప్రశ్నలు వస్తున్నాయి.. ఆర్టీఐ కింద సమాచారం అడిగినా..! ఇవ్వకుండా కోర్టు ఆదేశాల సాకు చూపుతున్న దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్ అధికారులు.. అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలకు, తెలంగాణ హైకోర్టు ఆదేశాలతో "2 మే 2025"న జీహెచ్‌ఎంసి కమిషనర్ జారీచేసిన "సర్క్యులర్"ను మాత్రం అనుసరించక పోవడం గమనార్హం.. ఎందుకంటే తమ కరప్షన్ బండారం బట్టబయలు అవుతుందని కాబోలు అంటూ సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. దుండిగల్ సర్కిల్-59 టౌన్‌ప్లానింగ్‌లో అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే ఫోన్‌లు బ్లాక్ చేయడంపై.. కరప్షన్ బ్యాచ్ ఒకటి తయారైందని స్థానికులు ఎద్దేవా చేస్తున్నారు..ఆరితేరిన అధికారుల తోపాటు ఓ పాత చైన్‌మెన్‌కు, ఇప్పుడు కొత్తగా మళ్ళీ రీ-ఎంట్రీ అవకాశంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. అవినీతి ఆరోపణలపై ముగ్గురు చైన్‌మెన్ లను తొలగించిన మాజీ డిప్యూటీ కమిషనర్, వారిస్థానంలో ఐదుగురిని నియమిస్తున్నట్టు నియామక పత్రంలో పేర్కొన్నారు.. బదిలీపై పోతూ పోతూ, అదే మాజీ డిప్యూటీ కమిషనర్, ముగ్గురిలో ఒకరికి మాత్రమే మళ్ళీ చైన్‌మెన్‌గా ప్రాధాన్యత కల్పించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఆర్థిక లావాదేవీలు చక్కబెట్టే సిబ్బందికి, ఇక్కడ ప్రాధాన్యత ఇవ్వడం కొత్తేమికాదని విమర్శలు వినిపిస్తున్నాయి..?**

-3 పేజి తరువాయి


దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో అధికారులు అందరూ ఉద్దండులే అనడంలో అతిశయోక్తి కాదు.. అక్రమ కట్టడాల కోసమే టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ ఏర్పడిందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. దుండిగల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నోటీసులు జారీ చేయడం, సీజింగ్‌లు నిర్వహించడం, అప్పుడప్పుడు మొక్కుబడి కూల్చివేతలు చేపట్టడం.. ఇంతవరకు టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పని చేస్తున్నట్లే కనిపిస్తున్నప్పటికీ.. వాస్తవానికి అక్రమ నిర్మాణాల యవ్వారం మొత్తం అధికారుల కనుసన్నల్లోనే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. నిర్మాణ చట్టాలు నిర్వీర్యం చేస్తున్న టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై స్థానికులు, సామాజిక కార్యకర్తలు తీవ్రంగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. "టిజి-బిపాస్, బిల్డ్‌నవ్" చట్టాలను కాలరాసి, నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మాణాలు సాగుతున్నప్పటికీ, వాటిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. "అక్రమ నిర్మాణాలపై అసలు నియంత్రణ ఎవరి చేతిలో ఉంది..? ఒక ఏసిపి, టిపిఎస్, చైన్‌మెన్‌ల వ్యవస్థ కేవలం 'ఫోటోషూట్' చర్యల కోసమేనా..? అధికారుల చేతికి మట్టి అంటకుండా చైన్‌మెన్‌లతో సెటిల్మెంట్‌ల వ్యవహారం చక్కబెడుతున్నారనే ఆరోపణలు నిజమేనా..? నిబంధనలు ఉల్లంఘించడం ఇంత సులువైపోయిందా..?" అన్న ప్రశ్నలు ఇప్పుడు స్థానికుల్లో చర్చకు దారి తీస్తున్నాయి..




దొమ్మర పోచంపల్లిలో రెసిడెన్షియల్ భవనం కమర్షియల్‌గా.. పాఠశాల నిర్వహణకు, అక్రమ నిర్మాణం..

## అనుమతుల్లేని షెడ్లు.. అక్రమ నిర్మాణాలు..

అక్రమ నిర్మాణాలపై ప్రశ్నలు తలెత్తినప్పుడు, స్పందించాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు, నిస్సిగ్గుగా ఫోన్లు బ్లాక్ చేస్తూ..! దాటవేసే ధోరణితో వ్యవహరించడం అవినీతికి నిదర్శనమని స్థానికులు మండి పడుతున్నారు.. ప్రజా సమస్యలపై వివరణ ఇవ్వకుండా తప్పించుకునే ధోరణి, అధికార యంత్రాంగ విశ్వసనీయతను దెబ్బతీస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. తాజా హోటల్ సమీపంలో అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసి ఫోటోలకు ఫోజులిచ్చిన టౌన్‌ప్లానింగ్ అధికారులు, నిర్మాణాన్ని దర్జాగా పూర్తిచేస్తుంటే అమ్ముడు పోయారా..? అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. సంబంధిత నిర్మాణం మళ్ళీ నిర్మించుకోవడానికి, అధికారులే కీలక పాత్ర పోషించారన్న ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి.. ఈ వ్యవహారంలో టౌన్‌ప్లానింగ్ విభాగం అంతర్గత ఒప్పందం ఏమైనా, కుదుర్చుకున్నారా..? అన్న అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది.. దొమ్మర పోచంపల్లి పరిధిలోని ఒక పాఠశాల నిర్మాణంలోను రెసిడెన్షియల్ అనుమతులతో, కమర్షియల్ కార్యకలాపాలకు వినియోగించడం.. నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం చేపట్టడం వెనుక టౌన్‌ప్లానింగ్ అధికారులు-చైన్‌మెన్‌ల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..




చిన్న దామెర చెరువు సమీపంలో అక్రమ భారీ షెడ్డు నిర్మాణం..




అక్రమ షెడ్డుపై టౌన్‌ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..




అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యల్లేవు..

# కొబ్బరి చిప్పలు టెంట్ హౌస్ వేలం వాయిదా మే 18న వేలంపాట

**హైదరాబాద్ పెన్ పవర్:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణము నందు శుక్రవారం నిర్వహించిన వేలం పాటలకు కొబ్బరి చిప్పలు టెంట్ హౌస్ వేలంపాటకు సంబంధించి పాటదారులు ఎవరు రాకపోవడంతో మే 18 వ తేదీకి వాయిదా వేసామని దేవాదాయ శాఖ వేణుగోపాలచార్యులు తెలిపారు.టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఒక సంవత్సరం పాటు లీజునకు, ఆలయ ప్రాంగణంలో గల షాపుల లీజు సంవత్సరంనకు వేలం నిర్వహించారు. దుకాణాలకు సంబంధించి ముగ్గురు పా ట దారులు డిపాజిట్ చెల్లించడంతో గత సంవత్సరం కంటే 10 శాతం కిరాయి పెంచి వారికి అప్పగించారు. అయితే రెండో షాప్ కు సంబంధించి సంబంధిత దుకాణ యజమాని11 వేల రూపాయలకు పైగా బకాయి ఉండటంతో ఆ షాపుకు ఎండోమెంట్ ఈవో సిబ్బంది సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో గల ఏడు దుకాణాలకు సంబంధించి మూడు దుకాణాలు సంబంధిత డిపాజిట్ దారులకు కేటాయించామని మిగతావి మే 18వ తేదీన బహిరంగ వేలం ఇస్తామన్నారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహన కృష్ణ పర్సా లలిత సాయి తదితరులు పాల్గొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మిర్యాలగూడ మున్సిపల్ ఆఫీసులో ఏసీబీ సోదాలు...

-3 పేజి తరువాయి

నిలిచిపోయినట్లు గుర్తించారు ఏసీబీ అధికారులు.అంతే కాకుండా.. క్యాష్ రిజిస్టర్, వాహనాల లాగ్ బుక్స్ నిర్వహణలో కూడా లోపాలు గుర్తించామని తెలిపారు అధికారులు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల్లో కూడా అవకతవకలు గుర్తించినట్లు తెలిపారు అధికారులు. అవకతవకలపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు ఏసీబీ అధికారులు.

## కృష్ణానగర్ వరద సమస్యకు నెల రోజుల్లో పరిష్కారం చూపిస్తా

-3 పేజి తరువాయి

హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది.ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వచ్చే మట్టి కారణంగా సమస్య తీవ్రత పెరుగుతోందని అంటున్నారు అధికారులు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు చర్యలు చేపట్టామని అన్నారు. కృష్ణానగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రత్యామ్నాయ వరద కాలువ నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని..8 నుంచి 9 అడుగుల లోతున్న కాలువల్లో 6 నుంచి 7 అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని తెలిపారు అధికారులు. అవసరమైతే స్లాబులు తొలగించి పూర్తి స్థాయిలో పూడిక తొలగిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్. నాలాపై నిర్మించిన ఒకటి రెండు ఇళ్లను గుర్తించామని...తప్పనిసరి పరిస్థితి వస్తేనే తొలగింపు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇళ్ల ఖాళీ చేయించటానికి ముందు నోటీసులు, తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు కమిషనర్ రంగనాథ్. 2021 తర్వాత పూర్తి స్థాయిలో పూడిక తీత పనులు జరగలేదని అంటున్నారు స్థానికులు. గతేడాది వర్షాకాలంలో హైడ్రా మెట్ టీమ్స్ కొంత మేర పూడిక తొలగించారని..ఈసారి వేసవిలోనే పనులు ప్రారంభించి వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు కమిషనర్. స్లాబులు తొలగించిన ప్రాంతాల్లో బలమైన గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు కమిషనర్ రంగనాథ్.

## మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలి

-3 పేజి తరువాయి

వారు హమాలీ, రవాణా, గన్నీ బ్యాగులు, గోదాములు వంటి సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. అన్ని ఉమ్మడి జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగేలా ప్రత్యేకాధికారులను నియమించినట్లు తెలిపారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మొక్కజొన్నల కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 'ఇప్పటికే రూ.1650 కోట్లతో 1.22 లక్షల మంది రైతుల నుంచి 6.74 లక్షల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేశాం. అకాల వర్షాల దృష్ట్యా కొనుగోళ్లలో జాప్యం జరుగుతోంది. కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకొని, మార్క్‌ఫెడ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. కొనుగోళ్లు, రవాణాను సత్వరమే పూర్తి చేయాలి. రవాణాలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నోడల్ అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి. రైతులు గన్నీ బ్యాగులను సొంతంగా తెచ్చుకుంటే దానికి సంబంధించిన మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేస్తుంది' అని తుమ్మల సూచించారు.

మంత్రి ఆదేశాల మేరకు మొక్కజొన్న కొనుగోళ్ల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్‌లను ప్రత్యేకాధికారులను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్, కరీంనగర్–బి.గోపి, మెదక్, ఖమ్మం–రాహుల్‌రాజ్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి–యాస్మీన్ బాషా, నల్గొండ, ఆదిలాబాద్–కె.చంద్రశేఖర్‌రెడ్డి, నిజామాబాద్‌కు కొర్రా లక్ష్మిలను నియమించింది. రవాణా శాఖ తరపున మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్‌కు నోడల్ అధికారి బాధ్యతలు అప్పగించింది.

**కొనుగోళ్లపై సమీక్షించాలి**
**-కూనంనేని**

రాష్ట్రంలో వరి, మొక్కజొన్న పంటల కొనుగోలులో తలెత్తుతున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు. అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. 'రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలులో తీవ్ర సంక్షోభం ఏర్పడింది. మార్కెట్ యార్డుల్లో కొనుగోళ్లు నిలిచిపోయాయి. రైతులు రోజుల తరబడి నిరీక్షిస్తున్నారు' అని లేఖలో వివరించారు. ధాన్యం లోడ్‌లతో రైస్‌మిల్లులకు వెళ్లిన లారీలు సకాలంలో ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సెల్ తీసుకోండి... జనగణన చేసుకోండి..

**హైదరాబాద్ పెన్ పవర్:** చేతిలో ఉన్న సెల్ ఫోన్ లేదా ఇంట్లో ఉన్న కంప్యూటర్ ద్వారా స్వీయ జనగణన చేసుకునేందుకు ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరికి కల్పించిందని షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ ఎమ్మార్వో నాగయ్య అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెం గ్రామంలో స్వీయ జనగణన పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మార్ దాన్ వాక్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ జన గణ ఆన్లైన్ పై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈనెల పదవ తేదీ లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని వివరించారు. ఈనెల 13వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి జనగణన కోసం కేటాయించిన సిబ్బంది వస్తారని, ప్రజల స్వచ్ఛందంగా తమ వివరాలను అందించి సహకరించాలని సూచించారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు, కొనేంటి సాయికుమార్, గ్రామస్తులు నరేందర్ రెడ్డి, జంగయ్య యాదవ్, ప్రతాపరెడ్డి, దాదేమియా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఐపీఎస్ భార్యదారుణ హత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఐఏఎస్ క్వార్టర్స్ లో దారుణం జరిగింది. రిటైర్డ్ ఐపీఎస్ వినయ్ రంజన్ రే భార్య సునంద (55) హత్యకు గురయ్యారు. పనిమనిషి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలిని సీపీ సజ్జనార్ పరిశీలించారు.

# తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి





**- తెలంగాణ రైతు సంఘం డిమాండ్.**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాలైన పెద్ద బండ్రేవ్, పెద్ద నల్లబెల్లి, కేశవపట్నం సెంటర్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ వడ్లు కాటా పట్టి రెండు రోజులు లారీ రాకపోవడం వల్ల ధాన్యం మొత్తం తడిసిపోయిందని అన్నారు. ఈ ధాన్యానికి మిల్లర్ల దగ్గర తరుగు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది రైతులకు 10 కేజీలు తరుగు ఉంటదని కొంతమందికి 6 కేజీలు తరుగు ఉంటుందని చెప్పడం విచిత్రంగా ఉందని అన్నారు. పెద్ద బండ్రేవ్ సెంటర్లో మాత్రమే ఒక ప్యాడి క్లీనింగ్ మిషన్ ఉందని పెద్ద నల్లబెల్లి సెంటర్లో ప్యాడీక్లీనింగ్ మిషన్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడినంత టార్పాలిన్లు లేక రైతన్న ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కేశవపట్నం సెంటర్ నడుస్తుందో లేదో అర్థం కావడం లేదని అక్కడ ఫ్లెక్సీ పెట్టలేదు, టెంటు వేయలేదు, కరెంట్ లేదు, ప్యాడి క్లీనింగ్ మిషన్ లేదు గ్రౌండ్ అంతా మందు సీసాలు బీరు సీసాలతో నిండి ఉందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న ఇబ్బందులు వల్ల రైతాంగం కనీస మద్దతు ధరకు కాకుండా తక్కువ రేటుకు ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల పాయింట్లు కూడా రైతులందరికీ సౌకర్యంగా ఉండే విధంగా లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావుసిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, ప్రగల్లపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ కుమార్, మహాదేవపురం సర్పంచ్ లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సోయం వీర్రాజు, కల్లూరు వీరభద్రం, కల్లూరి నాగరాజు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు..

# పంట వ్యర్థాలు తగలబెడితే భూసారం క్షీణిస్తుంది: ఏ డి ఏ కరుణ శ్రీ.



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతులు పంటల వ్యర్థాలను తగలబెడితే భూసారం క్షేమించడంతోపాటు చవుడు భూములుగా మారుతాయి అని ఏడిఏ కరుణశ్రీ అన్నారు. సింగరేణి మండల పరిధిలో సింగరేణి గ్రామం నందు రైతులతో పంట అవశేషాలు కాల్చడం ద్వారా కలిగే నష్టం గురించి శుక్రవారం వివరించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూమండల రైతులు వరి మొక్కజొన్న పంట కోతలు తరువాత పంట అవశేషాలను కాల్చకూడదని అన్నారు.వరుసగా పెరుగుతున్న వాయుకాలుష్యం, నెలలో ఉండే సహజ పోషకాలు తగ్గిపోవడం నేపథ్యంలో రైతులు పంట వ్యర్థాలను కాల్చే పద్ధతిని పూర్తిగా మానుకోవాలని, అది పంట వ్యవస్థను బలహీనపరుస్తుందన్నారు.రైతులు వరి గడ్డి, దుబ్బులను తగులబెట్టడం ఆందోళన కలిగిస్తోంది అని ఆలా చేయడం వల్ల మట్టి సారాన్ని తగ్గి తీవ్ర నష్టం కలగడంతో పాటు, పర్యావరణ కాలుష్యానికి దారితీస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అయితే పంట వ్యర్థాలను కాల్చడం వల్ల మట్టికి భారీ నష్టం కలుగుతుందని వ్యవసాయ శాఖ డైరెక్టర్ సమున్ హెచ్చరించారు. పంట వ్యర్థాలు తగుబెట్టినప్పుడు మట్టిలోని నత్రజని, ఫాస్పరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు పూర్తిగా నశిస్తాయని తెలిపారు. దీంతో మట్టిసారం గణనీయంగా తగ్గిపోతుందని, భూమి ఉత్పాదకతపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్ ఏఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** రైతులు పంటల అవశేషాలను కాల్చవద్దని భూమిలోనే కలియ దున్నాలని మండల వ్యవసాయ అధికారి భూక్య తారా దేవి కోరారు. వేసవిలో లోతు దుక్కులను చేసుకో వాలని అన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రైతులకు ఏవో పలు సూచనలు చేశారు.క్షేత్రస్థాయిలో కూడా ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.అదే విధంగా పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖ,నీటిపారు దల శాఖల ఆధ్వర్యంలో కూడా రైతు వారోత్సవాలు నిర్వహించారు. పొన్నెకల్లు గ్రా మంలో డాక్టర్ జి.నాగులు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరము నిర్వహించారు. పశు వులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు మందులు పంపిణీ చేశారు.పలు స లహాలు, సూచనలు కూడా చేయడం జరిగింది.కామేపల్లి రైతు వేదికలో మత్స్యశాఖ,నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు నిర్వహించారు.రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను వివరించారు.చెరువులలో కలుపు మొక్కలు తీసివేసి చేపలకు గాలి వెలుతురు ప్రసరించే విధంగా చేసు కోవాలని సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించారు. చెరువుల పరిర క్షణకు పూడికతీత పనుల ప్రాధాన్యతను ఐ బి డిఈఈ బి.శంకర్, ఏఈలు రమేష్, విజయ్ కుమార్ వివరించారు.రాబోయే వానాకాలంలో పచ్చి రొట్ట ఎరువుల వాడకం చేపట్టి భూసారాన్ని పెంపొందించుకో వాలని వ్యవసాయ శాఖ ద్వారా ఏవో తా రా దేవి కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసా విస్తరణ అధికారులు పి.వేదిత, జి.ఉష, జి.దీపక్ రెడ్డి,బి.భాస్కర్,బి.జగదీశ్వర్,మ త్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్.సరిత,ఊటుకూరు సర్పంచ్ ఈసం హనుమంత రావు,కామేపల్లి ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి,రామకృష్ణ పురం ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,మత్స్య సంఘాల చైర్మన్లు,సభ్యులు,రైతులు అజ్మీర రాందాస్, కొర్ర రాములు,కొర్ర శంకర్, భూక్య సీతారా ములు,భూక్యా శ్రీను నాయక్,బాదావత్ నాగరాజు, కల్తీ పాపారావు, కొమ్మినేపల్లి ఉపసర్పంచ్ మేకల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పురం గ్రామంలో పశు వైద్య శిబిరం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా బోనకల్పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఇవాళ నారాయణపురం గ్రామంలో పశువైద్య శిబిరం.ఈ శిబిరం లో 15 ఎదకు రాని పశువులు, 10 తిరిగి పోర్లే పశువులు, 5చూడు నిలవని పశువులకు పరీక్ష చేసి వాటికి సంబందించిన మందులు ఉచితముగా ఇవ్వడం జరిగింది.

వేసవి కాలం పశుగ్రాసం కొరత నివారించడానికి 30 ఎస్త్ర పశు గ్రాస విత్తనాలు సబ్సిడీపై ఇవ్వడం జరిగింది. 25 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం సర్పంచి, కొంగల శ్రీనివాస్ రావు, ఉప సర్పంచి కరివేద కనకరావు, మా శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పుట్టు వెంట్రుకల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.

**హైదరాబాద్ పెన్ పవర్:**
**నేలకొండపల్లి మే 08 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు కుమార్తె పుట్టు వెంట్రుకల మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధు రమేష్ రెడ్డి పాల్గోని,చిన్నారి హర్షిణీ నీ ఆశీర్వదించారు. ఖమ్మం సుడా చైర్మన్ గా నియమితులైన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు శాలువా కప్పి ఘనంగా సత్కరించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.టీ.ఏ మెంబర్ గజ్జెల వెంకన్న,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ,రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, అజయ్ తండా సర్పంచ్ తేజావత్ శివాజీ, మంద్రాజుపల్లి సర్పంచ్, యడవల్లి సైదయ్య, చిట్లా నారపరెడ్డి, ఖాజామియా, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉన్న బ్రహ్మయ్య.

**హైదరాబాద్ పెన్ పవర్:** : నేలకొండపల్లి మండలం కేంద్రంలోనికి చెందిన కోవ్వూరి సత్యనారాయణ లేటు రాణి కుమారుడు శివప్రసాద్ వెడ్స్ ప్రశాంతి ల నేలకొండపల్లి వెంకటేశ్వర స్వామి వారి టెంపుల్ నందు జరిగిన.వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మండలం నాయకులు ఎస్.కె . హుస్సేన్,మండలం సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, టౌన్ నాయకులు బాజా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు జవాబుదారీగా ఉండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** : కేంద్ర ప్రభుత్వం నుంచి అమలయ్యే పథకాలు పై మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో దిశ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశానికి మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్(ఓఓఅ) కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తోపాటు మేడ్చల్ జిల్లలోని మేడ్చల్ శాసనసభ్యులు చామకూ ర మల్లారెడ్డి, మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు చిత్తశుద్ధితో పరిష్కరించేలా కృషి చేయాలని, ప్రజా సమస్యలపై అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. కేంద్రం నుండి మంజూరైన అభివృద్ధి నిధులు సకాలంలో పనులకు ఉపయోగించాలని, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని దిశ వేదికగా అధికారులను ఆదేశించారు. అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను స్థానికతను గుర్తించి అర్హులైన పేదలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఇతర ప్రాంతాల వారికి కూడా కేటాయించారని, ప్రస్తుత ప్రభుత్వం స్థానికులకు పది నుంచి పదిహేను శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం స్థానికంగా ఉండే పేదలకు



ఇళ్లను కేటాయించాలని సూచించారు. పేద ప్రజల కోసం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేస్తే.. తెలంగాణలో సక్రమంగా అమలు కావడం లేదని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి, విద్యుత్ వంటి వివిధ విభాగాలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని దిశ వేదికగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కులాల పేర్లు మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) చిరకాల వాంఛను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన సామాజిక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. బీసీ కమిషన్ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర కేబినెట్, జాబితాలోని కొన్ని కులాల పేర్లను మారుస్తూ మరికొన్నింటికి గౌరవప్రదమైన పర్యాయపదాలను జోడిస్తూ ఆమోద ముద్ర వేసింది. ముఖ్యంగా సమాజంలో పిలిచేందుకు అసభ్యకరంగా లేదా కించపరిచే విధంగా ఉన్న పదాలను రికార్డుల నుంచి తొలగించి, ఆయా వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కొత్త పేర్లను ఖరారు చేసింది. ఈ మార్పులు తక్షణమే రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారిక రికార్డుల్లో అమల్లోకి రానున్నాయి.బీసీ గ్రూప్–ఏ విభాగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా వరుస సంఖ్య 7లో ఉన్న 'దొమ్మర' అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'గడ వంశీయ' అనే




పేరును ఖరారు చేసింది. అలాగే వరుస సంఖ్య 18లో ఉన్న 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని మారుస్తూ, ఇకపై వారిని 'వంశ రాజ్'గా వ్యవహరించాలని నిర్ణయించింది. వీటితో పాటు బుడబుక్కల కులానికి 'శివ క్షత్రియ' అనే పదాన్ని, వీరభద్రియ కులానికి వారి కోరిక మేరకు 'వీరముష్టి, నెట్టి కోటల' అనే పదాలను పర్యాయపదాలుగా జోడించింది. వన్నార్ అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'ధోబీ' అనే పదాన్ని చేర్చడం ద్వారా రజక, చాకలి వర్గాలకు మరింత స్పష్టమైన గుర్తింపును కల్పించింది. బీసీ గ్రూప్–డి విభాగంలో కూడా ప్రభుత్వం సామాజిక స్పృహతో పలు మార్పులు చేసింది. ముఖ్యంగా ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని రికార్డుల నుంచి పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మార్చింది. దీనివల్ల ఆ వర్గానికి ఒక స్పష్టమైన సామాజిక గుర్తింపు లభిస్తుంది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న 'మేర', 'చిప్పోలు' కులాలకు 'మేరు' అనే పదాన్ని అదనంగా చేర్చింది. ఈ మార్పుల వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాల్లో గౌరవప్రదమైన పేర్లను పొందే అవకాశం ఉంటుంది, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని బీసీ కమిషన్ అభిప్రాయపడింది.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్,

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉద్యోగంలో స్థాయి పెరిగిన కొద్దీ బాధ్యతలు కూడా పెరుగుతాయని, ప్రజలకు మరింత సమర్థవం తమైన సేవలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల ఏఎస్సై స్థాయి నుంచి సబ్ ఇన్స్పెక్టర్ లుగా పదోన్నతి పొందిన 25 మంది అధికారులు శుక్రవారం పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన ఎస్.ఐ భుజాలపై నక్షత్ర చిన్నహాలను అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పదోన్నతులు కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా ప్రజల పట్ల మరింత బాధ్యతతో పనిచేసే అవకాశం అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో వినడం, చట్టపరంగా వేగవంతమైన చర్యలు తీసుకోవడం, పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ, బాధితులకు తక్షణ సహాయం అందించాల న్నారు. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి కీలక పాత్ర పోషించాలని, విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.నూతనంగా పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సీపీ తెలిపారు

## మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్‌లో ఏఐ ఆధారిత కోర్సులు

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యార్థుల భవిష్యత్తు కోసం ఏఐ ఆధారిత కోర్సులను ప్రవేశపెట్టేందుకు మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ కృషి చేస్తోందని అన్నారు మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ చైర్మెన్ డా భద్రారెడ్డి. ఈ సందర్భంగా సూరారం,మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే మొట్టమొదటి సారిగా ఏఐ టెక్నాలజీ తో కూడిన విద్యను అందుబాటు లోకి తెచ్చామని తెలిపారు. వైస్ ఛాన్సలర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ?ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) లో అగ్రగామి సంస్థ అయిన ఇఖీూా ఏఐ ఎఐఆజం తో కలిసి ప్రత్యేక కోర్సులను రూపొందించాని,ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు థియరీ మాత్రమే కాకుండా ఏఐ టూల్స్ ను ఎలా వాడాలి,గ్లోబల్ మార్కెట్ లో ఎలాంటి కంటెంటు రూపొందించాలి అనే విషయాలపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందుతారని తెలిపారు. ఇంటర్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఈ కోర్సుకు అర్హులని,ఏఐ పై ఆసక్తి గల వారు ఈ కోర్సుల ద్వారా మంచి అవకాశాలను పొందవచ్చు అని తెలిపారు.

# స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలి

**ఈ నెల 10 వ తేదీతో ముగియనున్న స్వీయ గణన గడువు**

**జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:** జన గణన 2027 లో భాగంగా స్వీయ గణన నమోదులో భాగస్వామ్యులు కావాలని, ఈ నెల 10 వ తేదీతో స్వీయ గణన నమోదు గడువు ముగియనుందని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రకటన జారీ చేశారు. స్వీయ గణన కోసం వెబ్ సైట్ ద్వారా లాగిన్ కావాలని సూచించారు.ఈ మొత్తం ప్రక్రియకు కేవలం 5 నిమిషాల సమయం పడుతుందని, వెబ్ సైట్ పూర్తి స్థాయిలో సురక్షితమని స్పష్టం చేశారు. ప్రజల సమాచారం పూర్తిభద్రం గా ఉంటుందని వెల్లడించారు. 34 ప్రశ్నలకు సరైన సమాచారం నమోదు చేసి ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని ప్రజాప్రతిని ధులు, ప్రభుత్వ- ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా స్వీయ గణన చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్



సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ కోరారు.జనగణనకు సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1855 కు సంప్రదించాలని, ఈ నంబర్ 24లీ 7 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.


# మండల కేంద్రంలో వడ్డే వీధిలో తిష్ట వేసిన సమస్యలు

**కాలువలను సైతం శుభ్రపరచని అధికారులు.**

**ఆరోగ్యంతో ఆస్పత్రులు చుట్టూ తిరుగుతున్న వీధి ప్రజలు.**

**హైదరాబాద్ పెన్ పవర్:** : మండల కేంద్రమైన మద్దికేరలోని వడ్డే వీధిలో అధికారులు సమస్యలను పరిష్కరించకపోవడంతో సమస్యల న్నీ తిష్ట వేసినట్లు మండల అధ్యక్షుడు శంకర్ బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ రామ్మోహన్,శ్రీనివాసులు లు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున వడ్డే వీధిలో పర్యటించి వీధిలో గల సమస్యలను గ్రామ ప్రజల ద్వారా అడిగి తెలుసుకున్నారు.వడ్డే వీధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (డిపిఈపి) వద్ద కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను వారు పరిశీలించారు. కాలువలో నిలిచిపోయిన వ్యర్థాల వలన దోమలు పెరిగే ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని వారు తెలియజేశారు. చాలామంది వీధి ప్రజలు ఆసుపత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ప్రజలు తెలియజేశారు. ప్రజల ఆరోగ్యం పై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా





అధికారుల స్పందించి కాలువలను శుభ్రపరిచి వీధి ప్రజల సమస్యలను పరిష్కరించాలని బిజెపి నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ ఉద్యోగి గోపాల్, వీరుపాపురం సురేష్,బండి రాముడు, కైలాస్,ఎర్రి స్వామి, బాలకృష్ణ,వీధి ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో గురువారం మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే..ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.బండి సంజయ్,ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు, వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి.అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు. శాంతిభద్రతలు దిగజారిపోయాయి పల్లా రాజేశ్వర్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో ఉందన్నారు.నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు.కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు

**సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని..ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పనిమనిషి కల్పన ఈ హత్య చేసిందినేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసిందని తెలిపారు. నిందితులు వెనుకాల గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని..తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు.ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనాతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

**వాళ్లపై నిఘా ఉంచాలి:** నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటు న్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం తనూజ హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని..అప్పటి నుంచి మృతురాలు తనూజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు.

# మోదీ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయి

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు వ్యాఖ్యానిం చారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను శుక్రవారం రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం.. ఈరోజు నుంచి రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు.ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం

**కరీంనగర్ పెన్ పవర్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కరీంనగర్ 12 డివిజన్ కార్పొరేటర్ చొప్పరీ జయశ్రీ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు మాట్లాడుతున్నట్టు ఉందన్నారు. శుక్రవారం కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ.ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర



ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో బిజెపి పార్టీ మరింత బలోపేతం అవుతామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు.ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆమె పేర్కొన్నారు. రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని ఆమె తెలిపారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని ఆమె అన్నారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు కరీంనగర్ 12 డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ అన్నారు.

## యువ అధికారులు నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా వుండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** యువ అధికారులు నిజాయితీ, సేవాభావంతో పనిచేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 44 మంది గ్రూప్–1 ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు హైదరాబాదులోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్–1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాని సూచించారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందించాల్సిన కీలక బాధ్యత రెవెన్యూ శాఖ అధికారులపై ఉంటుంది. కాబట్టి ప్రజాసేవను లక్ష్యంగా సమర్థవంతంగా పనిచేసి వ్యక్తిగతంగానే కాకుండా ప్రభుత్వానికి కూడా మంచి పేరు తీసుకురావాలి. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఛాలెంజ్గా స్వీకరించి ముందుకు సాగాలని తెలిపారు.

# జాతీయ గీతానికి రక్షణ ఉందని తెలుసా

**హైదరాబాద్, మే 8, పెన్ పవర్:** వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం పూర్తి గేయం పాడాలని ఇటీవల చట్టం చేసింది. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. వందేమాతరాన్ని జాతీయ గీతంతో సమానంగా గౌరవించాలని ఆదేశాలు జారీ చేసింది. ఉద్దేశపూర్వక అవమానం, ఆటంకం, లేదా అడ్డంకి కలిగించే వారిని జైలుకు పంపాలని పేర్కొంది.ఇప్పటి వరకు 1971 నాటి చట్టం ప్రధానంగా జనగణమన, జాతీయ జెండా, రాజ్యాంగ గౌరవానికే రక్షణ కల్పిస్తోంది. కొత్త ప్రతిపాదన ద్వారా వందేమాతరానికీ అదే న్యాయస్థాయి వర్తింపజేయాలని కేంద్రం భావిస్తోంది. ఇది చట్టపరంగా జాతీయ గీతం, జాతీయ గేయం" మధ్య ఉన్న రక్షణ తేడాను తొలగించింది.వందేమాతరాన్ని అవమానించే లేదా పాడటాన్ని అడ్డుకునే వారికి గరిష్ఠంగా మూడేళ్ల జైలు, జరిమానా, లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. ఈమేరకు కేంద్రం చట్టపరమైన రక్షణ కల్పించింది. ఇది ప్రతి సందర్భానికీ తక్షణ శిక్ష అన్న అర్థం కాదు. ఉద్దేశం, పరిస్థితి, చర్య తీవ్రత వంటి అంశాలను కోర్టు పరిశీలించే అవకాశం ఉంటుంది. అందువల్ల ఇది భావోద్వేగ ప్రతిస్పందన కంటే న్యాయపరమైన ప్రక్రియకు లోబడి పనిచేసే చట్టమే.ఈ నిర్ణయానికి సాంస్కృతిక కోణం ఎంత ఉందో, రాజకీయ సంకేతమూ అంతే ఉంది. వందేమాతరానికి ఉన్న చారిత్రక గుర్తింపును మరింత బలపరచడం ద్వారా, జాతీయతా భావనను కేంద్రం ముందుకు తెస్తోంది. అదే సమయంలో, ఈ అంశం దేశవ్యాప్తంగా భావోద్వేగ స్పందనలను రేకెత్తించే అవకాశం కూడా ఉంది.ఇలాంటి చట్టం దేశభక్తి చిహ్నాలపై గౌరవాన్ని పెంచుతుందని మద్దతుదారులు వాదించవచ్చు. కానీ మరోవైపు, గౌరవం చట్టబద్ధ శిక్షలతో ఎంతవరకు నిలుస్తుందన్న ప్రశ్న కూడా సహజమే. గీతాన్ని లేదా గేయాన్ని గౌరవించడం సామాజిక నైతికత నుంచి రావాలి. చట్టం దానికి తోడ్పడగలదు కానీ పూర్తి ప్రత్యామ్నాయం కాకపోవచ్చు.మొత్తంగా చూస్తే, వందేమాతరానికి రక్షణ కల్పించాలన్న కేంద్ర నిర్ణయం ఒక సాంస్కృతిక--చట్టపరమైన ప్రకటన. దేశ గౌరవ చిహ్నాల పట్ల నియమబద్ధమైన గౌరవం ఉండాలన్న సందేశం ఇందులో ఉంది. అయితే ఈ సవరణ ఎంత దూరం అమలవుతుందో, పార్లమెంటులో ఆమోదం తర్వాత దాని పరిధి ఎలా రూపుదిద్దుకుంటుందో చూడాలి.?

## తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డిసిఎంఎస్ కొనుగోలు కేంద్రాలైన పెద్ద బంద్రేవ్, పెద్ద నల్లబెల్లి, కేశవపట్నం సెంటర్లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ వడ్లు కాటా పట్టి రెండు రోజులు లారీ రాకపోవడం వల్ల ధాన్యం మొత్తం తడిసిపోయిందని అన్నారు. ఈ ధాన్యానికి మిల్లర్ల దగ్గర తరుగు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కొంతమంది రైతులకు 10 కేజీలు తరుగు ఉంటదని కొంతమందికి 6 కేజీలు తరుగు ఉంటుందని చెప్పడం విచిత్రంగా ఉందని అన్నారు. పెద్ద బంద్రేవ్ సెంటర్లో మాత్రమే ఒక ప్యాడి క్లీనింగ్ మిషన్ ఉందని పెద్ద నల్లబెల్లి సెంటర్లో ప్యాడిక్లీనింగ్ మిషన్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడినంత టార్పాలిన్లు లేక రైతన్న ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కేశవపట్నం సెంటర్ నడుస్తుందో లేదో అర్థం కావడం లేదని అక్కడ ఫ్లెక్సీ పెట్టలేదు, టెంటు వేయలేదు, కరెంట్ లేదు, ప్యాడి క్లీనింగ్ మిషన్ లేదు గ్రౌండ్ అంతా మందు సీసాలు బీరు సీసాలతో నిండి ఉందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న ఇబ్బందులు వల్ల రైతాంగం కనీస మద్దతు ధరకు కాకుండా తక్కువ రేటుకు ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల పాయింట్లు కూడా రైతులందరికీ సౌకర్యంగా ఉండే విధంగా లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావుసిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, ప్రగల్లపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ కుమార్, మహాదేవపురం సర్పంచ్ లింగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సోయం వీర్రాజు, కల్లూరు వీరభద్రం, కల్లూరి నాగరాజు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యా వారోత్సవాలను విజయవంతం చేయండి.

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా కామేపల్లి మండలంలో ఈ నెల 11 నుండి 17వ,తేదీ వరకు విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ శుక్రవారం తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న
పాఠశాల భవనాలు, అదనపు తరగతి గదులు, ల్యాబ్ లు, టాయిలెట్ల ప్రారంభో త్సవాలు, పీఎం శ్రీ, కేజీబీవీలో యోగా క్రీడలు, వ్యక్తిత్వ వికాసం,12న ఎస్ఎస్సి సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు, 13న సర్పంచులు, ప్రజా ప్రతినిధు లతో విద్యాభివృద్ధిపై వర్క్ షాపు,14న జయశంకర్ బడిబాట, పిటిఎం కార్యక్ర మాలు, 15న పుస్తక ప్రదర్శన, 16న కోలాటం, నృత్య ప్రదర్శనలు, 17న విద్యా విజ యోత్సవం,ఎస్ ఎస్ సి, ఇంటర్ టాపర్స్ కు సన్మానం నిర్వహించడం జరుగుతుం దన్నారు.శిధిలావస్థలో ఉన్న తరగతి గదులు వెంటనే మూసివేసి తొలగించాలని కో రారు.అన్ని పాఠశాలలను శుభ్రంగా పండుగ వాతావరణంలో అలంకరించాలని కోరారు.ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజ యవంతం చేయాలని ఆయన కోరారు.ఈ మేరకు ప్రచారం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చెరువుల పరిరక్షణకు పూడికతీత పనులు.

**హైదరాబాద్ పెన్ పవర్:** చెరువుల పరిరక్షణకు పూడికతీత పనులు చేపడుతున్నట్లు ఇరిగేషన్ డీఈఈ బి.శంకర్ తెలిపారు.ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీ ఈఈ బి.శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న చెరువుల పూడికతీత కార్యక్రమాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చెరువుల్లో పేరు కుపోయిన మట్టిని రైతులు తమ వ్యవసాయ భూములకు ఉచితంగా తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు.దీంతో భూముల సారవంతత పెరగడంతో పాటు చెరువుల నీటి నిల్వ సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు.రైతులు తమ సొంత ఖర్చులతో పూడిక తీయించి మట్టిని తమ వ్య వసాయ భూములకు తరలించటానికి అనుమతి ఇస్తున్నట్లు వివరించారు. ఆసక్తి గల రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్,గ్రామ పంచాయితీ తీర్మానం సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు.అదే విధంగా కమర్షియల్ అవసరాల కోసం కావాలి అనుకునే వారు తగి న రుసుము డిడి రూపంలో చెల్లించి అనుమతి పొందవచ్చు అని తెలిపారు. పూడికతీత పనులు అధికారుల పర్యవేక్షణలోనే జరగాలని, అనుమతులు లేకుండా చేపట్టే తవ్వకాలపై కఠిన చర్యలు తీ సుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.రవీందర్, ఐ బి ఏఈఈ లు రమేష్,విజయ్ కుమార్, సిబ్బంది, రైతులు,ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఊటవాగు ప్రాంతంలో వైద్య శిబిరం

**హైదరాబాద్ పెన్ పవర్:** కామేపల్లి మండలం మద్దులపల్లి ఊట వాగు ప్రాంతంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతం అయింది.ఈ సందర్భంగా ఆదివాసి గిరిజనులు, రోగులకు డాక్టర్ రంజిత్ కుమార్, వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి మందులు పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలు వివరించారు.ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలను విధిగా పాటించాలని కోరారు.వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత,పోషకాహారం పై అవగాహన కల్పించారు.ఈ శిబిరంలో హెచ్ ఈ ఓ కే.వెంకటేశ్వర్లు, పిడిఎమ్ఓ డాక్టర్ త్రివేణి, సూపర్వైజర్లు రాధాకృష్ణ,లక్ష్మి, ఏఎన్ఎంలు రమణమ్మ, వెంకటరమణ, నాగమణి, ఆశా కార్యకర్తలు పుష్ప, సామ్రాజ్యం పాల్గొన్నారు..

# కులాల పేర్లు మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) చిరకాల వాంఛను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన సామాజిక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. బీసీ కమిషన్ సమర్పించిన నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర కేబినెట్, జాబితాలోని కొన్ని కులాల పేర్లను మారుస్తూ మరికొన్నింటికి గౌరవప్రదమైన పర్యాయపదాలను జోడిస్తూ ఆమోద ముద్ర వేసింది. ముఖ్యంగా సమాజంలో పిలిచేందుకు అసభ్యకరంగా లేదా కించపరిచే విధంగా ఉన్న పదాలను రికార్డుల నుంచి తొలగించి, ఆయా వర్గాల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా కొత్త పేర్లను ఖరారు చేసింది. ఈ మార్పులు తక్షణమే రాష్ట్ర గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారిక రికార్డుల్లో అమల్లోకి రానున్నాయి.బీసీ గ్రూప్-ఏ విభాగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా వరుస సంఖ్య 7లో ఉన్న 'దొమ్మర' అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'గడ వంశీయ' అనే పేరును ఖరారు చేసింది. అలాగే వరుస సంఖ్య 18లో ఉన్న 'పిచ్చకుంట్ల' అనే పదాన్ని మారుస్తూ, ఇకపై వారిని 'వంశ రాజ్'గా వ్యవహరించాలని నిర్ణయించింది. వీటితో పాటు బుడబుక్కల కులానికి 'శివ క్షత్రియ' అనే పదాన్ని, వీరభద్రియ కులానికి వారి కోరిక మేరకు 'వీరముష్టి, నెట్టి కోటల' అనే పదాలను పర్యాయపదాలుగా జోడించింది. వన్నార్ అనే పదాన్ని తొలగించి, దాని స్థానంలో 'ధోబీ' అనే పదాన్ని చేర్చడం ద్వారా రజక, చాకలి వర్గాలకు మరింత స్పష్టమైన గుర్తింపును కల్పించింది. బీసీ గ్రూప్-డి విభాగంలో కూడా ప్రభుత్వం సామాజిక స్పృహతో పలు మార్పులు చేసింది. ముఖ్యంగా ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని రికార్డుల నుంచి పూర్తిగా తొలగించి, ఆ స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మార్చింది. దీనివల్ల ఆ వర్గానికి ఒక స్పష్టమైన సామాజిక గుర్తింపు లభిస్తుంది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న 'మేర', 'చిప్పోలు' కులాలకు 'మేరు' అనే పదాన్ని అదనంగా చేర్చింది. ఈ మార్పుల వల్ల విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాల్లో గౌరవప్రదమైన పేర్లను పొందే అవకాశం ఉంటుంది, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని బీసీ కమిషన్ అభిప్రాయపడింది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రక్తదానంపై మా సహకారం ఉంటుంది.




**హైదరాబాద్ పెన్ పవర్:** తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుంది' అని ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని శుక్రవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని, తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతోపాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణీలు రొటీన్ హిమోగ్లోబిన్, ఎలక్ట్రోఫోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని, ఈ టెస్ట్‌కు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు. పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు. ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు. ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన 'వివాహనికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్' స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చిన్నారులకు అవసరమైన రక్తదానం, చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తలసేమియా వ్యాది రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్ నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ, నరేష్, లక్ష్మీదీపా, శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావని, పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తునికాకు బట్వాడా ఆన్లైన్ ద్వారా వద్దు.



**హైదరాబాద్ పెన్ పవర్:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేంద్రంలో ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు రెండవ పంటగా ఉన్న తునికాకు సేకరణ నా అనంతరం ఇచ్చే బట్వాడాలు ఆన్లైన్ల ద్వారా కాకుండా నేరుగా తునికాకు కార్మికులకు నగదు చేరే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందల చంటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు ఆయన శు క్రవారం మాట్లాడారు .తునికాకు (బీడీ ఆకు) సేకరణ సీజన్ మొదలైన సమయంలో గిరిజనులు, కార్మికులకు రాష్ట్ర అటవీశాఖ ఈసారి ఆకు కొనుగోలు చేసి

తునికాకు కార్మికులకు డబ్బులు ఆన్లైన్ ద్వారా చెల్లించకుండా, నగదుగా మాత్రమే ఇవ్వాలని, ఆన్లైన్ ద్వారా నగదు జమ చేయడం వలన బ్యాంకు ఎకౌంట్లు సరిగా లేక ఆధార్ నెంబర్లు బ్యాంక్ ఎకౌంట్తో లింకుల కాక లబ్ధిదారులు బ్యాంకు చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంటుందని తద్వారా బీడీ ఆకు సేకరణ చేసే కార్మికులు నానాటికీ తగ్గిపోతున్నారని ఆయన అన్నారు . కార్మికుల సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాత విధానాన్ని తీసుకువచ్చే కొత్త నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికుల ఆందోళనలకు అంతం పాత సంవత్సరాల్లో ఆన్లైన్ చెల్లింపుల వల్ల బ్యాంకు ఖాతాలు, ఆధార్ వివరాలు సేకరణకు ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు కల్లాల వద్దే 50 ఆకుల కట్టకు రూ.3.42 పైసలు నగదుగా చెల్లించి బీడీ ఆకు సేకరణ కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఆ విధంగా చేస్తే తునికాకు సేకరణ కార్మికులు సైతం ఉత్సాహంగా ఆకు సేకరణ చేసి రోజుకు ప్రతి కుటుంబం సుమారుగా రూ.600-1000 సులభంగా సంపాదించవచ్చని ఆయన తెలిపారు .ఈ మార్పు గ్రామీణ ప్రాంతాల్లోని వందలాది కుటుంబాలకు ఆశాకిరణంగా ఉంటుందని ఆయన అన్నారు. చర్ల రేంజ్ పరిధిలో 32 బీడి ఆకు సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారని వాటిగాను 2800 వందల స్టాండర్డ్ బ్యాగులు టార్గెట్గా కలదని ఆయన తెలిపారు

ఆయా కల్లాల్లో లబ్ధిదారుల చేతికి నగదు ఇచ్చే విధానం విధానం అమలు చేసి బీడి ఆకు సేకరణదారులను ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు తునికాకు నాణ్యత తనిఖీ చేసి, అదే సమయంలో నగదు చెల్లింపు చాలా అవసరం అని ఆయన పునర్ఘాటించారు. ఈ విధానంతో వేసవి మే మాసంలో గిరిజనుల ఆదాయం పెరిగి గిరిజన కుటుంబాలకు ఆర్థిక వేసులుబాటు కలుగుతుందని చంటి తెలిపారు.

# సిద్ధారం గ్రామం లో ఉచిత మెగా పశు వైద్య శిబరం




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మన సత్తుపల్లి మండలం లోని సిద్ధారం గ్రామం లో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. శిబిరం లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మొదటిగా మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్. శశిదీప్ గర్భకోశ సమస్యలు ఉన్న పశు వులకి వైద్య పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సేవలు అందించడం జరిగింది. పాడి రైతులకు ప్రభుత్వ సబ్సిడీ ధరలతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఎండాకాలంలో పశు పోషకులు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ చింతనిప్పు శశిదీప్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు అందించే సేవలను రైతులందరూ వినియోగించుకోవాలి అని కోరారు. గ్రామ ఉప సర్పంచ్ ఎన్ రాంబాబు మాట్లాడుతూ పాడి పశువుల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాడి రైతులకు మినరల్ మిక్చర్, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధారం రైతులు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు , ఏఈఓ ఆశ జ్యోతి ,జె.వి. వో కిరణ్ రెడ్డి , ఎల్.ఎస్.ఏ లు చైతన్య , సాధిక, వి. ఏ లాల్ బీ, ఆఫీస్ సబర్డినేట్ రాధా, మల్లికార్జున రావు, అలాగే గోపాలమిత్రలు రామకృష్ణ, సైదులు, చెన్నారావు, కిరణ్, వేణు, విజయ్, రవి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి స్టార్ హెల్త్ ఆసరా...

**హైదరాబాద్ పెన్ పవర్:** అత్యంత నిరుపేద కుటుంబానికి స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆసరాగా నిలిచింది. రూ.3750లతో చిన్న యాక్సిడెంట్ పాలసీ చేసిన వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించడంతో అతి పెద్ద అమౌంట్ రూ.65లక్షల చెక్కును స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు ఆ కుటుంబానికి అందజేశారు. శుక్రవారం ఖమ్మం మెయిన్ ఆఫీస్ లో ఏపీలో, తెలంగాణ రాష్ట్రాల బిజినెస్ హెడ్ కే.బీ.బీ శ్రీనివాస్, అసిస్టెంట్ రిజినల్ హెడ్ జి. సురేష్, జోనల్ క్లైయిమ్స్ హెడ్ డా.సాయి కిరణ్ అసిస్టెంట్ జోనల్ హెడ్ రాజా రెడ్డి కలిసి రూ.65 లక్షల చెక్కును మృతుని కుటుంబానికి అందజేశారు. చింతకాని మం డలం నాగులవంచ గ్రామానికి చెందిన తుమ్మలపల్లి వెంకట్రావు ఇటీవలే ప్రమాద శాత్తు చనిపోయారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్టార్ హెల్త్ ఇన్సూరె న్స్ కంపెనీ లో పాలసీ తీసుకున్న కష్టమర్లకు ఇన్ టైమ్ లో క్లైయిమ్స్ అందిస్తున్న ఏకైక ఇన్సూరెన్స్ కంపెనీ స్టార్ ఇన్సూరెన్స్ కంపెనీ అని అన్నారు.

# వైసీపీలో కాసు వారి కుస్తీలు.. ఫలించేనా ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** కాసు మహేష్ రెడ్డి. వారసత్వ రాజకీయాలతో పాలిటిక్స్ లోకి వచ్చిన కాసు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తరఫున గురజాల నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. నియోజకవర్గంలో సమస్యలను తాను పరిష్కరిస్తానని కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉంటానని అప్పట్లో ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. అయితే ఆశించిన విధంగా కాసు మహేష్ రెడ్డి పెద్దగా పనిచేయలేకపోయారు. ఫలితంగా 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఆయనకు టికెట్ ఇచ్చినప్పటికీ గెలుపు గుర్రం ఎక్కలేకపోయారు. ప్రజలను మెప్పించలేకపోయారు. వాస్తవానికి గురజాల నియోజకవర్గంలో సామాజిక వర్గాలపరంగా విభిన్నమైన రాజకీయాలు కనిపిస్తున్నా యి. రెడ్డి... కమ్మ సామాజిక వర్గాల మధ్య ఒక్కొక్కసారి కలివిడి కనిపిస్తుంటే కొన్ని కొన్ని సందర్భాల్లో విడి విడి రాజకీయాలు తెరమీదకు వస్తున్నాయి. ఇది సంస్థాగతంగా ఉన్న నాయకులకు ఇబ్బంది లేకపోయినా కొత్తగా వచ్చే నాయకులకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా కాసు మహేష్ రెడ్డికి గత ఎన్నికల్లో ఓటమిపాలవడానికి సామాజిక సమీకరణ ప్రభావం చూపించిందన్నది స్పష్టమైనది. రెడ్డి సామాజిక వర్గమే కాసుకు అనుకూలంగా పనిచేయలేదని పరిశీలకులు అంచనా వేశారు. మరి వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏమన్నా పుంజుకుంటున్నారా అంటే చెప్పడానికి కష్టం. ఎందుకంటే వచ్చే ఎన్నికల నాటికి రాజకీయంగా నియోజకవర్గంలో సమీకరణలు మారుతున్నాయి. దీంతో కాసు మహేష్ రెడ్డి ప్రభావం పెద్దగా కనిపించే అవకాశం ఉండదని అంటున్నారు. ప్రస్తుతం ఆయన ప్రజల మధ్య ఉంటున్నానని చెబుతున్నా ప్రజల సమస్యలపై గళం వినిపిస్తున్నానని అంటున్నప్పటికీ ప్రజల ఆకాంక్షల మేరకు ఆయన పని చేయడం లేదనే వాదన కూడా వినిపిస్తోంది. సమస్యలు అన్నిచోట్ల ఉంటాయి కానీ ఏ సమస్య ఏ వర్గానికి అవసరం అనేది ప్రధానం. ఈ విషయంలో కాసు వెనకబడుతున్నారనేది ప్రధాన చర్చనీయాంశం. ఇదే సమయంలో తాను అధికారంలో ఉన్నప్పుడు రెడ్డి సామాజిక వర్గాన్ని దూరం పెట్టిన కాసు ఇప్పుడు అదే సామాజిక వర్గాన్ని చేరదీసేందుకు వారి ఓట్లను సంపాదించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిని అదే సామాజిక వర్గం తప్పుపడుతుంది. అధికారంలో ఉన్నప్పుడు తాము కనిపించలేదని ఇప్పుడు తమ అవసరం వచ్చిందని పెదవి విరుస్తున్నారు. ఇది ఒక రకంగా కాసు మహేష్ రెడ్డికి మైనస్ గా మారుతోంది. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉన్న నేపథ్యంలో ఆయన మరింత బలంగా ప్రజల మధ్య ఉండడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుని వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి చక్కబడుతుందని అంచనా వేస్తున్నారు. కార్యకర్తల సమీకరణతో పాటు నాయకుల సమన్వయం ఈ నియోజకవర్గంలో వైసీపీకి అత్యంత కీలకం. కానీ కాసును వ్యతిరేకించే వారు వైసీపీలోనే ఉండడం.. ప్రధాన ఇబ్బందికర అంశంగా మారింది. వీరిని సమన్వయం చేసుకొని కాసు ఏ విధంగా ముందుకు సాగుతారు అనేది చూడాలి.

# చంద్రబాబు సరికొత్త ప్లాన్




**విజయవాడ, మే 8, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు యువతరానికి ఇచ్చిన ప్రాధాన్యతను సీనియర్ నేతలకు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. లేకుంటే భవిష్యత్ లో రాజకీయ పరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీలో సీనియర్లు పదవులు లేక.. ప్రాధాన్యత లభించక తమలో తాము అసహనాన్ని అణుచుకుంటున్నారు. చంద్రబాబు మాత్రం సీనియారిటీతో సంబంధం లేకుండా పనితీరుతోనే పదవులు లభిస్తాయని నిర్మొహమాటంగా చెప్పేశారు. దీంతో సీనియారిటీ, లాయల్టీ కంటే తెలుగుదేశం పార్టీలో హైకమాండ్ అడుగులకు మడుగులొత్తేవారికే పదవులు వస్తాయన్న అభిప్రాయం బలంగా కనిపిస్తుంది. చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారన్నా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందన్నా.. కేవలం ఆయన ఒక్కరివల్లనే కాదన్న విషయాన్ని ఇప్పుడు విస్మరించడం సరికాదంటున్నారు. పదవులు ఇవ్వకపోగా, తగిన గౌరవం ఇవ్వకపోతే సీనియర్ నేతల్లోనూ పార్టీ పట్ల అంకిత భావం దెబ్బతింటుందన్న భావన ఎక్కువగా వినపడుతుంది. అయినా ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తనకు పవన్ కల్యాణ్, బీజేపీ మద్దతు ఉంటే గెలుస్తామన్న నమ్మకంతోనే ఆయన లోకేశ్ టీంకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇప్పటికే గుర్రుగా ఉన్న కొందరు నేతలు మాత్రం పదవులు తమకు దక్కుతాయన్న ఆశతో ఉన్నారు. కానీ వారికి పదవులు లభిస్తాయన్న ఆశలు రోజురోజుకూ అడుగంటిపోతుండటంతో పార్టీకి ప్రయోజనం చేయకపోయినా.. నష్టం చేయడం పెద్ద పనికాదన్న విషయం సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో తమ పాలనలో ఉందంటున్న చంద్రబాబు పదవుల విషయంలోనూ సీనియర్లు, జూనియర్లను సమంగా చూడాలని కొందరు కోరుతున్నారు. పార్టీకి ఇంతకాలం వారి సేవలను విస్మరిస్తే రానున్న కాలంలో టీడీపీ పట్ల అంకిత భావంతో పనిచేసే వారు కనిపించరన్న కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. చంద్రబాబు ఇటువంటి నిర్ణయాలు ఎప్పుడూ తీసుకోరని,

ఈసారి మాత్రం ఆయనలో మార్పు స్పష్టంగా కనిపిస్తుందని ఒక సీనియర్ నేత ఆవేదన పార్టీలో ఉన్న పరిస్థితికి అద్దం పడుతుంది. చంద్రబాబు ఇప్పటికైనా జాగ్రత్త పడకుంటే... రానున్న కాలంలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

# పార్ట్ టైం పాలిటిక్స్ లో జగన్




**విజయవాడ, మే 8, పెన్ పవర్:**
రాజకీయాలు ఒక వృత్తి. ఒక పద్ధతి ప్రకారం చేస్తేనే దానికి ఒక గుర్తింపు ఉంటుంది. అధికారానికి చేరువ కాగలం. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో పొలిటికల్ ట్రెండ్స్ చూస్తుంటే ఎప్పటికప్పుడు మార్పులు కనిపిస్తున్నాయి. అయితే దానిని అందుకుంటేనే అనుకున్నది సాధించగలం. విజయ్ రెండు సంవత్సరాల క్రితం పార్టీని ఏర్పాటు చేశారు. అంతకంటే ముందే మరో సీనియర్ నటుడు కమల్ హాసన్ సైతం పార్టీని ఏర్పాటు చేశారు. అయితే విజయ్ అంత దూకుడుగా వ్యవహరించలేదు. సినిమాలను పక్కనపెట్టి రాజకీయాలపైనే పూర్తిగా దృష్టిపెట్టారు విజయ్. జీవన్మరణ సమస్య అన్నట్టు పోరాటం చేశారు. అనుకున్నది సాధించగలిగారు. పశ్చిమ బెంగాల్లో బిజెపి నేతలు చేసింది కూడా అదే. ఫుల్ టైం రాజకీయాలు చేసి అక్కడ సక్సెస్ అయ్యారు. అయితే ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అందుకు విరుద్ధంగా ఉన్నారు. ఒకసారి అధికారం చేపట్టి దానికి దూరం అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అయినా సరే ఫుల్ టైం పాలిటిక్స్ చేయడం లేదు. వీకెండ్ పాలిటిక్స్ కు పరిమితం అవుతున్నారు. 2019 నుంచి 2024 మధ్య టిడిపి తో పాటు జనసేన విపక్షంలో ఉంది. ఆ సమయంలో చంద్రబాబు రాజకీయాలంటే ఒక ఊపిరిగా పనిచేశారు. లోకేష్ సైతం రాజకీయాలను ఒక వృత్తిగా భావించారు. పవన్ కళ్యాణ్ సైతం రోజువారి జరిగే పరిణామాలపై కూడా స్పందించేవారు. ఆ ముగ్గురితో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు దేనిపై స్పందిస్తున్నారు. అలాంటి రాజకీయాలు చేస్తున్నారా? కనీసం ఏ అంశం పైన స్పందిస్తున్నారా? అంటే సమాధానం దొరకని పరిస్థితి. ఎంతవరకు తన పార్టీపై పగ తీర్చుకుంటున్నారు. ప్రతీకార కేసులు పెడుతున్నారు అని ఆరోపణలు చేస్తున్నారే తప్ప.. సమకాలిన అంశాలపై ఆయన స్పందించడం లేదు. జనాల్లోకి వచ్చి తిరగడం లేదు. జనాల సమస్యలను మరింత గట్టిగా అడగడం లేదు. బెంగళూరులో నాలుగు రోజులు.. తాడేపల్లిలో రెండున్నర రోజులు గడిపేసి వెళుతున్నారు. కళ్ళు మూసుకుంటే రెండేళ్లు దాటిపోయాయి.

మరో మూడేళ్లు దాటి పోతే మన ప్రభుత్వం వచ్చేస్తుంది అని చెబుతున్నారు. ఫుల్ టైం రాజకీయాలు చేయకుండా పార్ట్ టైం రాజకీయాలకు పరిమితం అవుతున్నారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ఓడిపోయాయి. ఇదో ట్రెండ్ నడుస్తోంది. అయితే అధికార పార్టీలు ఏదో ఈజీగా ఓడిపోలేదు. అక్కడ విపక్షాలు గట్టి ప్రయత్నాలు చేశాయి. దానిపై సత్ఫలితాలు వచ్చాయి. ఈ ట్రెండ్ను ఇలానే కొనసాగించాలి అంటే ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నారు అని భావన కలిగించాలి. కానీ ఎందుకు ఆయన జనం మధ్యకు వచ్చేందుకు పెద్దగా ఇష్టపడడం లేదు. అన్నింటికీ 2027 పాదయాత్రను చూపిస్తున్నారు. అయితే 2017 పాదయాత్ర ఒక ఎత్తు.. ఇప్పుడు ఒక ఎత్తు. ఎందుకంటే అప్పుడు అధికారంలో అంతకు ముందు లేరు. ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పాలించారు. అందుకే పాదయాత్ర పై కూడా అంతగా నమ్మకం పెట్టుకోకూడదు. అంతకుమించి పార్ట్ టైం రాజకీయాలు చేయకూడదు. ఇక జగన్మోహన్ రెడ్డి ఇష్టం.

## టాప్ ప్లేస్‌లో బీసీ సంక్షేమ శాఖ.. పవన్ కళ్యాణ్ శాఖకు చివరి స్థానం..!



**విజయవాడ, మే 8, పెన్ పవర్:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సదస్సులో రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుకు సంబంధించి కీలక ర్యాంకులను ప్రకటించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా ప్రభుత్వం ఈ ర్యాంకులను కేటాయించింది. మొత్తం 100 పాయింట్లకు గానూ 100 పాయింట్లు సాధించి బీసీ సంక్షేమ శాఖ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలోని అటవీ మరియు పర్యావరణ శాఖ కేవలం 67 పాయింట్లతో చిట్టచివరి స్థానానికి పరిమితమైంది. ప్రభుత్వ శాఖల పనితీరును విశ్లేషించేందుకు ఈసారి 'ఆదీజణ' గ్రేడింగ్ విధానాన్ని అమలు చేశారు. ఇందులో మెరుగైన ప్రదర్శన కనబరిచిన శాఖలకు 'ఆ' గ్రేడ్ కేటాయించగా, వెనుకబడిన శాఖలకు తక్కువ గ్రేడులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 శాఖలు 90 శాతానికి పైగా పాయింట్లు సాధించి ఉత్తమ పనితీరు కనబరిచినట్లు నివేదిక వెల్లడించింది. అయితే, పర్యావరణం మరియు అటవీ శాఖ తక్కువ పాయింట్లు సాధించడం చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత, వేగం మరియు జవాబుదారీతనం ప్రాతిపదికగా ఈ గణాంకాలను సిద్ధం చేశారు. ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా శాఖల వారీగా ఈ సమీక్ష నిర్వహించినట్లు ప్రభుత్వం తెలిపింది. వెనుకబడిన శాఖలు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని, 90 శాతం కంటే ఎక్కువ ప్రజా సంతృప్తిని సాధించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. గతంలో పంచాయతీ రాజ్ వంటి శాఖల్లో పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేసినప్పటికీ, అటవీ శాఖలో ఆశించిన స్థాయిలో లక్ష్యాలను చేరుకోవడంలో ఆ శాఖ వెనుకబడినట్లు ఈ ర్యాంకులు సూచిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ లోపాలను సరిదిద్ది శాఖను పరుగులు పెట్టించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## ముగ్గురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీ

**తిరుమల, మే 8 పెన్ పవర్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో జరిగినట్లుగా భావిస్తున్న అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం విచారణను మరింత వేగవంతం చేసింది. ఈ వ్యవహారంపై గతంలో మాజీ సీఎస్ దినేష్ కుమార్ సమర్పించిన ఏకసభ్య కమిటీ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించేందుకు తాజాగా ఒక ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఈ వివాదంపై ఇప్పటికే విచారణ జరిపిన వన్ మెన్ కమిటీ సమర్పించిన నివేదికను లోతుగా విశ్లేషించేందుకు, తదుపరి చర్యల కోసం ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన హై లెవెల్ కమిటీ ని ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను వెలికితీసి, దోషులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రభుత్వం తాజాగా ఏర్పాటు చేసిన ఈ హై లెవెల్ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో సభ్యులుగా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి ఉంటారు. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి నాణ్యత, టెండర్ల ప్రక్రియలో జరిగిన ఉల్లంఘనలపై ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ దినేష్ కుమార్ ఇచ్చిన నివేదికలోని ముఖ్యాంశాలను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఈ కమిటీని ఏర్పాటు చేసిన ప్రభుత్వం, విచారణను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేవలం వారంలోకా సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి కార్యాలయం సూచించింది. వన్ మెన్ కమిటీ నివేదిక ఆధారంగా ఎవరెవరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి? ఏయే విభాగాల్లో లోపాలు జరిగాయి? భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి నిబంధనలు తీసుకురావాలి? అనే అంశాలపై ఈ ఉన్నత స్థాయి కమిటీ తన సిఫార్సులు చేయనుంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశం కావడంతో, ఈ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఉన్నత స్థాయి కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ , మరియు న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా వ్యవహరించనున్నారు. దినేష్ కుమార్ కమిటీ సేకరించిన ఆధారాలు, నెయ్యి సేకరణలో జరిగిన నిబంధనల ఉల్లంఘనలు, మరియు లడ్డూ నాణ్యత విషయంలో గతంలో జరిగిన పొరపాట్లపై ఈ కమిటీ లోతైన అధ్యయనం చేయనుంది. గత ప్రభుత్వ హయాంలో టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలను ఈ కమిటీ నిశితంగా పరిశీలిస్తుందిదినేష్ కుమార్ నివేదికలోని సిఫార్సులను ఏ మేరకు అమలు చేయవచ్చు..? బాధ్యులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..? అనే అంశాలపై ఈ త్రిసభ్య కమిటీ ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించనుంది. ఈ ప్రక్రియ ద్వారా తిరుమల పవిత్రతను కాపాడటంతో పాటు, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం నిశ్చయించుకుంది. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడే ముడిపదార్థాల నాణ్యతను కాపాడటానికి శాశ్వత పరిష్కారాలను కూడా ఈ కమిటీ సూచించే అవకాశం ఉంది. ఈ హైలెవల్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉండటంతో, ప్రస్తుతం ఈ కమిటీ నియామకం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## వైసీపీ ప్రచార అస్త్రంగా వర్మ

**కాకినాడ, మే 8, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సరైన అస్త్రం దొరికింది. పిఠాపురం వర్మపై టిడిపి వేటు వేయడంతో.. ఇక వైసిపి సోషల్ మీడియాకు చేతినిండా పని దొరికింది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కూటమిలో విచ్ఛిన్నం తెచ్చేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. కానీ ఆ ప్రయత్నాలు ఏవి ఫలించలేదు. అయితే గతంలో వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొంతమంది ఎమ్మెల్యేలు ధిక్కార స్వరం వినిపించారు. ఇప్పుడు అదే పరిస్థితిని తెచ్చి కూటమిలో విభేదాలు తెచ్చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు సహజంగానే చేస్తుంది. ఇప్పటికే కృష్ణ జిల్లాలో ఒకరు లైన్ దాటి మాట్లాడుతున్నారు. పిఠాపురంలో సైతం వర్మ అలానే వ్యవహరిస్తున్నారు.. తాను కచ్చితంగా గెలిచే నియోజకవర్గం అనే ఆవేదన ఆయనలో ఉంటుంది. అది సహజం కూడా. అయితే డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. కూటమి మరో 15 ఏళ్ల పాటు కొనసాగుతుంది కూడా. ఇటువంటి సమయంలో సహకరించాల్సింది పోయి వర్మ స్వతంత్రంగా ముందుకు వెళ్తున్నారు. ఆయన కోణంలో అది తప్పు లేదు కానీ.. కూటమిపరంగా మాత్రం ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. అందుకే టిడిపి నాయకత్వం వర్మపై వేటు వేసినట్లు తెలుస్తోంది. పిఠాపురం నియోజకవర్గం కావాలా? లేకుంటే మంచి రాజకీయ భవిష్యత్తు కావాలా? అని టిడిపి హై కమాండ్ వర్మను కోరినట్లు తెలుస్తోంది. మూడు రోజుల కిందట వర్మ నారా లోకేష్ ను ప్రత్యేకంగా కలిశారు. ఆ తరువాత ఇప్పుడు వర్మను తొలగిస్తూ పర్యవేక్షణకు గాను ముగ్గురు సభ్యులతో కూడిన టిడిపి కమిటీని ఏర్పాటు చేశారు. కచ్చితంగా వర్మకు చెప్పి.. ఒప్పించి మరి ఆయనను తప్పించి ఉంటారన్న అనుమానాలు అంచనాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు వైసీపీ అనుకూల మీడియా కచ్చితంగా వర్మకు జరిగిన అన్యాయం పై డిబేట్ పెడుతుంది. టిడిపికి వ్యతిరేకంగా ప్రచారం కూడా చేయిస్తుంది. వాస్తవానికి గతంలోనే వర్మ వైసీపీలోకి వెళ్లిపోతారన్న ప్రచారం పతాక స్థాయిలో జరిగింది. కూటమి అధికారంలోకి రాగానే వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తారని అప్పట్లో హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అయితే అధికారంలోకి వచ్చి నెలలు సంవత్సరాలు దాటుతున్న ఆయనకు ఎటువంటి పదవి లేకుండా పోయింది. దీంతో ఆయనలో అసహనం పెరిగిపోయిందని.. పదవి రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారని.. అందుకే వర్మ వైసీపీలో చేరిపోతారని లేనిపోని ప్రచారం సాగింది. అయితే ఇప్పుడు ఒకటి మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. ఇదివరకే రాష్ట్ర కార్యవర్గంలోకి వర్మను తీసుకున్నారు. లోకేష్ ను కూడా వర్మ కలిశారు. ఆ తరువాత ఇంచార్జ్ పోస్టును తీసేసారు. వర్మ పిఠాపురం బాధ్యతలనుంచి తప్పుకుంటే కీలక పదవి కట్టబెట్టే హామీ లభించి ఉంటుంది అనేది పొలిటికల్ వర్గాల్లో ప్రచారం. త్వరలో వర్మను ఎమ్మెల్సీ చేస్తారని కూడా ఒక టాక్ ఉంది. అయితే టిడిపి ఇన్చార్జిగా మరో అధికార కేంద్రంగా పిఠాపురంలో మారకూడదని భావించి.. ఆయన అనుమతితోనే పదవి నుంచి తొలగించి ఉంటారన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అయితే వర్మకు పదవి తొలగించిన తర్వాత ఆయన స్పందించిన తీరుబట్టి ఒక అంచనాకు రావచ్చు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# తమిళనాట ఉత్కంఠకు తెర

**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడు రాజకీయ అనిశ్చితి తెరపడింది. గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ స్వయంగా టీవీకే పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు, వీసీకే పార్టీల మద్దతులో విజయ్ మ్యాజిక్ ఫిగర్ సాధించారు. ఆయా పార్టీల మద్దతు లేఖలను గవర్నర్‌కు అందించారు. దీనితో గవర్నర్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటు చేయాలని విజయ్‌ను ఆహ్వానించారు. దీనితో ఏమాత్రం ఆలస్యం చేయకుండా శనివారం ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# మా దేశాన్ని కాపాడుకునేందుకు సైనిక చర్యకు సిద్ధం..

**హైదరాబాద్ పెన్ పవర్:** తమ దేశంపై దాడులకు దిగుతున్న అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. తమ దేశాన్ని కాపాడుకునేందుకు 1000 శాతం సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఒకవైపు శాంతి ప్రక్రియ జరుగుతుండగా, ఇంకోవైపు అమెరికా సైనిక చర్య సరికాదని ఇరాన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శుక్రవారం కీలక ప్రకటన చేశారు. శాంతి చర్చలు జరుగుతున్న ప్రతిసారీ అమెరికా సైనిక చర్యకు దిగుతోందని విమర్శించారు. "ద్వైపాక్షిక పరిష్కారం అందుబాటులో ఉన్నప్పటికీ అమెరికా మాత్రం ప్రతిసారీ నిర్లక్ష్యంగా సైనిక చర్యకు దిగుతోంది. ఇదేమైనా బెదిరించే వ్యూహమా..? లేదా ఇతరుల ఒత్తిడి వల్ల యుద్ధంలోకి చేరిన అమెరికా అధ్యక్షుడి పరిస్థితికి ఫలితమా..? కారణం ఏదైనా ఇరాన్ మాత్రం ఎవరికీ, ఎలాంటి ఒత్తిడికీ తలవంచదు" అని వెల్లడించారు. మరోవైపు ఇరాన్ సైనిక సామర్థ్యం, మిస్సైల్స్ నిల్వలు భారీ స్థాయిలో తగ్గిపోయాయని అమెరికా ఇంటెలిజెన్స్ విభాగం సీఐఏ ఇచ్చిన నివేదిక తప్పని అబ్బాస్ అన్నారు. ఆ ప్రచారంలో నిజం లేదని తెలిపారు. అమెరికాను ఎదుర్కొనేందుకు తమ దేశం పూర్తి సిద్ధంగా ఉందని తెలిపారు. తమ ప్రజల్ని రక్షించుకునేందుకు ఇరాన్ ఎలాంటి సైనిక చర్యకైనా1000 శాతం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇరాన్‌లోకి క్షిపణి వ్యవస్థ, నిర్మాణాల్ని ధ్వంసం చేశామంటూ అమెరికా చెప్పుకొంటున్న ప్రచారంలో నిజం లేదని వివరించారు.

# శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా సోమనాథ్ ప్రస్థానం

**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయ ప్రస్థానం శిథిలావస్థ నుంచి పునరుద్ధరణ దాకా, విధ్వంసం నుంచి సృజన దాకా సాగిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. పదేపదే దాడులు, విధ్వంసాలు ఎదురైనా సోమనాథ్ ఆలయం పునరుద్ధరణకు, కొనసాగింపునకు ప్రతీకగా నిలుస్తూ భారతీయులకు నాగరికతాపరమైన సందేశాన్ని ఇస్తోందన్నారు. ఈ ఆలయ పరిరక్షణ, పునరుద్ధరణతో సంబంధమున్న సర్దార్ వల్లభాయ్ పటేల్, కేఎం మున్షీ, అహల్యాబాయి హోల్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వంటి చారిత్రక ప్రముఖులను ప్రధాని స్మరించుకున్నారు. శతాబ్దాలుగా ఆలయం కోసం త్యాగాలు చేసిన వారికి నివాళిగా, రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.

సోమనాథ్ ఆలయాన్ని మే 11న సందర్శించనున్న సందర్భంగా ఆ ఆలయం ప్రాముఖ్యతపై ప్రధాని మోదీ శుక్రవారం ఓ సంపాదకీయాన్ని రాశారు. ఈవిషయాన్ని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన వెల్లడించారు. అన్ని రకాల సవాళ్లను ఎదుర్కొని సోమనాథ్‌ను ఎల్లప్పుడూ పరిరక్షించి, దాని పూర్వ వైభవాన్ని పునరుద్ధరించిన ప్రతి ఒక్కరికీ తన సంపాదకీయంలో నివాళులు అర్పించానని ప్రధాని తెలిపారు. భారతీయ నాగరికత గొప్పతనం విషయంలో సోమనాథ్ ఎల్లప్పుడూ ఎందుకు ముఖ్యమైందో అందులో వివరించినట్లు చెప్పారు. తన సోమనాథ్ పర్యటన వివరాలనూ సంపాదకీయంలో ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయాన్ని 1951 మే 11న భారతదేశపు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తాను సోమనాథ్ సందర్శనకు వెళ్తున్నట్లు మోదీ వెల్లడించారు.

**మహనీయులను స్మరించుకోవాల్సిన సమయమిది**

"సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి 1,000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వానికి కూడా నేను హాజరయ్యాను. సామ్రాజ్యాలు ఉదయించి పతనమయ్యాయి. కాలాలు మారాయి. విజయాలు, పెను మార్పులతో చరిత్ర ముందుకు సాగింది. అయినా సోమనాథ్ మన స్మృతులలో నిలిచే ఉంది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడిన ఎందరో మహనీయులను స్మరించుకోవాల్సిన సమయం ఇది. లకులీశ, సోమ శర్మన్ వంటి వాళ్లు సోమనాథ్ ఆలయాన్ని (ప్రభాస) గొప్ప తత్వశాస్త్ర కేంద్రంగా తీర్చిదిద్దారు. శతాబ్దాల క్రితం వల్లభికి చెందిన చక్రవర్తి మహారాజా ధరసేన -4 అక్కడ రెండో ఆలయాన్ని నిర్మించారు. దండయాత్రల నుంచి భారతీయ నాగరికతా గౌరవాన్ని కాపాడినందుకు భీమదేవ, జయపాల, ఆనందపాల ఎప్పటికీ మనకు గుర్తుండిపోతారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**సోమనాథ్ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర**

"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. ఆయన 1947లో సోమనాథ్‌ను సందర్శించినప్పుడు, ఆ ఆలయ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్రమైన కార్యంగా అభివర్ణించారని మోదీ గుర్తుచేశారు. 1940వ దశకంలో భారతదేశమంతటా స్వాతంత్ర్య కాంక్ష వెల్లివిరిసి, సర్దార్ పటేల్ వంటి మహనీయుల నాయకత్వంలో నూతన గణతంత్రానికి పునాదులు పడ్డాయి. ఆ సమయంలోనూ సర్దార్ పటేల్‌ను ఒక విషయం తీవ్రంగా కలవరపెట్టింది. అదే సోమనాథ్ దుస్థితి. 1947 నవంబర్ 13న సర్దార్ పటేల్ చేతుల్లో సముద్రపు నీటితో ఆ ఆలయ శిథిలాల పక్కన నిలబడి ఇలా అన్నారు. "గుజరాతీ నూతన సంవత్సరపు ఈ పవిత్రమైన రోజున సోమనాథ్‌ను పునర్నిర్మించాలని మేం నిర్ణయించుకున్నాం. సౌరాష్ట్ర ప్రజలారా, మీరు మీ వంతు కృషి చేయాలి. ఇది ఒక పవిత్ర కార్యం. ఇందులో అందరూ పాలుపంచుకోవాలి" అని సర్దార్ పటేల్ ఆనాడు పిలుపునిచ్చారు. దురదృష్టవశాత్తు సర్దార్ పటేల్ తాను ఎంతో ఉద్వేగంతో సమర్థించిన ఈ కల నెరవేరడాన్ని చూసేందుకు విధి ఆయనకు అవకాశాన్ని ఇవ్వలేదు. సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరించి భక్తుల కోసం తలుపులు తెరిచేలోపే ఆయన ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారు. ఆయన ఆశయాన్ని కేఎం మున్షీ ముందుకు తీసుకెళ్లగా, నవానగర్ జామ్‌సాహెబ్ దానికి మద్దతు ఇచ్చారు" అని ప్రధాని మోదీ వివరించారు.

**త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు**


"సోమనాథ్ ఆలయ పునరుద్ధరణ అనేది కేవలం ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికే కాకుండా జాతీయ ఐక్యత, సాంస్కృతిక కొనసాగింపులకు స్ఫూర్తి లాంటిది. ఆధ్యాత్మిక వారసత్వాన్ని పరిరక్షించడంపై మా ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగా 'వికాస్ భీ, విరాసత్ భీ' అనే విజన్‌తో పుణ్యక్షేత్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుతున్నాం. వాటిని ఆధునీకరిస్తున్నాం. ఈ విజన్‌తోనే సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయిని వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు ఆధ్యాత్మిక కేంద్రాల సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుకుంటున్నాం. వాటికి అత్యాధునిక సౌకర్యాలను సమకూర్చే అవకాశం మా ప్రభుత్వానికి లభించింది" అని ప్రధాని మోదీ చెప్పారు.

**భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలి**

"సోమనాథ్‌ను పరిరక్షించడానికి తమ ప్రాణాలను అర్పించిన వారి త్యాగాలను మరువం. ఆ ఆలయాన్ని పదేపదే పునర్నిర్మించిన వారి త్యాగాలను ఎన్నటికీ మరువం. ఆ మహనీయులకు నివాళిగా, వారి వెయ్యేళ్ల అసాధారణ ధైర్యాలను స్మరించుకుంటూ రాబోయే 1000 రోజుల పాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఈ పూజల కోసం చాలా మంది విరాళాలు ఇవ్వడం చూసి ఆనందంగా అనిపించింది. ఈ ప్రత్యేక సమయంలో నా తోటి భారతీయులంతా సోమనాథ్ యాత్ర చేయాలని నేను కోరుతున్నాను. ఈ యాత్ర ద్వారా మీరు భారతదేశపు అజేయ స్ఫూర్తిని ఆస్వాదిస్తారు. ఎన్ని ప్రయత్నాలు జరిగినా మన సంస్కృతి ఎందుకు అజేయంగా నిలిచిందో అర్థం చేసుకుంటారు. శాశ్వత విజయ దర్శనాన్ని చూసే అవకాశం మీకు లభిస్తుంది. ఈ యాత్ర కచ్చితంగా మీకు మరపురాని అనుభూతిని మిగులుస్తుంది. సోమనాథ్ ఆలయం భారతదేశపు అజేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే

**హైదరాబాద్ పెన్ పవర్:** బంగాల్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో అసాధారణ విజయం సాధించామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు బీజేపీ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని చెప్పారు. బంగారు బంగాల్ కోసం శ్రమిస్తామని షా హామీ ఇచ్చారు. కమ్యూనిస్టుల హింసా వారసత్వాన్ని టీఎంసీ కొనసాగించిందన్నారు. అయితే, టీఎంసీ హింసా రాజకీయాలకు బంగాల్? ప్రజలు చరమగీతం పాడారని ఆయన తెలిపారు. కోల్‌కతాలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. బీజేపీ అధికారంలో రావడానికి ఎంతో మంది కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారన్న అమిత్ షా, వారి బలిదానాల వల్లే ఈ రోజు ఈ చారిత్రాత్మక విజయం సాధ్యమైందని గుర్తుచేశారు. హింస, బెదిరింపుల ఘటనలు ఎన్నో జరిగినా, బంగాల్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని కొనియాడారు. అయితే, బంగాల్ ఎన్నికల్లో విజయం చాలా ముఖ్యమైనదని, ఈ భారీ మెజారిటీతో తమ బాధ్యత మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. "ముందుగా నేను బంగాల్ ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. కమ్యూనిస్ట్ యుగం నుంచి ఇక్కడ నెలకొన్న వాతావరణం మమత పాలనలో మరింత భయానకంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో ఓటు వేయడం దాదాపు అసాధ్యంగా మారింది. వందలాది హింసాత్మక, క్రూరమైన ఘటనలు జరిగినప్పటికీ, బంగాల్ ప్రజలు బీజేపీ, మోదీపై నమ్మకం ఉంచి మాకు భారీ విజయాన్ని అందించారు. అందుకు నేను



కృతజ్ఞుడను."

**ఇక చొరబాటు, పశువుల అక్రమ రవాణా అసాధ్యం'**

త్రిపురలో తమ ప్రభుత్వమే ఉందని, అసోం, బంగాల్‌లో కూడా బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత చొరబాటు, పశువుల అక్రమ రవాణా పూర్తిగా అసాధ్యమవుతుందని షా స్పష్టం చేశారు. బంగాల్‌లో బీజేపీ సాధించిన ఘనవిజయం కేవలం పార్టీ విస్తరణకోసం మాత్రమే కాదని, దేశ భద్రతకు సంబంధించిన కీలకమైన తీర్పు అని షా పేర్కొన్నారు. మరోవైపు, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మమతా బెనర్జీ 15 ఏళ్ల పాలనలో రాజకీయాలు నేరపూరితంగా మారిపోయాయని ఆరోపించారు. కానీ, బీజేపీ పాలనలో పరిపాలన రాజకీయమయం కాదని, అలాగే రాజకీయాలు నేరమయం కావని స్పష్టం చేశారు.

ఇక, రాష్ట్రంలో జరిగిన ఎన్నికల గురించి కూడా షా ప్రస్తావించారు. టీఎంసీ దాని మిత్రపక్షాలన్నీ ఎన్నికల సంఘం (ఈసీ)పై ప్రశ్నలు లేవనెత్తాయని విమర్శలు గుప్పించారు. అయితే, బంగాల్?లో జరిగిన రెండు దశల అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి హింస జరగలేదని, ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని ఆయన వెల్లడించారు. అంతేకాదు, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ సారే అధిక పోలింగ్? నమోదైందని గుర్తు చేశారు. బూత్ క్యాప్చరింగ్?పై టీఎంసీ ఒక్క ఫిర్యాదు కూడా చేయలేదని చెప్పారు. తొమ్మిది జిల్లాలో అధికార పార్టీకి సరియైన ఓట్లు రాకపోవడం పూర్తిగా ఆ దేవుడి, ప్రజల ఆశీర్వాదమేనని షా పేర్కొన్నారు.

**ప్రతిపాదనలన్నింటిలోనూ సువేందు అధికారి పేరే**

ఇదిలా ఉండగా, శాసనసభాపక్ష నేత ఎన్నిక ప్రక్రియ పూర్తిగా ఏకగ్రీవంగా జరిగిందని అమిత్ షా పేర్కొన్నారు. మొత్తం ఎనిమిది ప్రతిపాదనలు వచ్చాయని, వాటన్నింటిలోనూ సువేందు అధికారి పేరే ఉందన్నారు. మరొకరి పేరును ప్రతిపాదించేందుకు తగిన సమయం ఇచ్చినా ఎవరూ ముందుకు రాలేదని చెప్పారు. దీంతో సువేందు అధికారిని బంగాల్ ముఖ్యమంత్రిగా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. కాగా, సువేందు అధికారి ఎంపికతో బంగాల్‌లో తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో తృణమూల్ కాంగ్రెస్ 15 ఏళ్ల పాలనకు ముగింపు పలికినట్లైంది. ఈ విజయాన్ని అమిత్ షా చారిత్రాత్మకంగా అభివర్ణించారు.

# బంగాల్ సీఎంగా సువేందు అధికారి

**హైదరాబాద్ పెన్ పవర్:** తృణమూల్ కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి బెంగాల్‌లో తొలి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైంది. తన రాజకీయ గురువు మమతా బెనర్జీపైనే ఘనవిజయం సాధించిన సువేందు అధికారిని బీజేపీ అధిష్ఠానం ఖారారు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు సువేందును శాసన సభాపక్షనేతగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్యేలతో భేటీ అయి సువేందు అధికారిని పేరు ఫైనల్ చేశారు. బీజేపీ కొత్త ప్రభుత్వంలో ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మహిళా నేత అగ్నిమిత్ర పాల్‌కు ఒక ఉప ముఖ్యమంత్రి పదవి దక్కనున్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎంగా ఆమె ఎంపికైతే బంగాల్ తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. రెండో ఉప ముఖ్యమంత్రి పదవిని ఉత్తర బంగాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. సిలిగురి ఎమ్మెల్యే శంకర్ ఘోష్ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అమిత్ షా ఇప్పటికే అగ్నిమిత్ర పాల్, శంకర్ ఘోష్‌లతో విడివిడిగా సమావేశమై చర్చలు జరిపారు. జ్యోతిబసు ప్రభుత్వంలో బుద్ధదేవ్ భట్టాచార్య తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు బెంగాల్‌లో ఉప ముఖ్యమంత్రుల వ్యవస్థ రాబోతోంది.

**బ్రిగేడ్ పరేడ్ మైదానంలో ప్రమాణ స్వీకారం**

శనివారం కోల్‌కతాలోని చారిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ మైదానంలో సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రమాణస్వీకారానికి యంత్రాంగం అంతా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

**అప్పుడు టీఎంసీ వీడి- ఇప్పుడు అదే పార్టీని ఓడించి**

పశ్చిమ బంగాల్‌లో 15 ఏళ్ల మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కూల్చడంలో సువేందు అధికారి కీలక పాత్ర పోషించారు. మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరిగా ఎదిగిన సువేందు ఆరేళ్ల కిందట అనూహ్యంగా తృణమూల్‌ను వీడారు. ఇప్పుడు తన మాజీ గురువు మమతా బెనర్జీ స్థానంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్నారు. బెంగాల్‌లో గత అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన



సువేందు అధికారి ఈ సారి అంతకంటే ఎక్కువ మెజార్టీతో భవానీపూర్‌లోనూ ఓడించారు. బెంగాల్‌లో బీజేపీకి 207 సీట్లు రావడంలోకీలక పాత్ర పోషించారు.

**రాజకీయం వెన్నెతో పెట్టిన విద్య**

సువేందు అధికారి 1970 డిసెంబర్ 15న బెంగాల్‌లోని తూర్పు మేదినీపూర్ జిల్లా కాంతిలో జన్మించారు. రాజకీయాలు సువేందుకు వెన్నతో పెట్టిన విద్య. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉండడంతో చిన్నప్పటి నుంచీ వాటిని బాగా వంటబట్టించుకున్నారు. సువేందు అధికారి తండ్రి శిశిర్ అధికారి మన్మోహన్‌సింగ్ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. సువేందు సోదరులు కూడా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు.

**కాంగ్రెస్ నుంచి ప్రస్థానం**

సువేందు అధికారి తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ద్వారా ప్రారంభించారు. 1995లో కాంగ్రెస్ తరపున కాంథీ మున్సిపాలిటీ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1998లో మమతా బెనర్జీ స్థాపించిన టీఎంసీలో చేరారు. 2006లో తొలిసారి కాంథీ దక్షిణ్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతకుముందు 2004లో తమలుక్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే 2009, 2014 లోక్‌సభ ఎన్నికల్లో అదే తమలుక్ స్థానం నుంచే ఎంపీగా గెలుపొందారు.

**మలుపుతిప్పిన నందిగ్రామ్ ఉద్యమం**

సువేందు అధికారి రాజకీయ జీవితంలో నందిగ్రామ్ ఉద్యమం కీలక పాత్ర పోషించింది. 2007లో నందిగ్రామ్‌లో వేలాది ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారు. రైతుల భూములు కాపాడటానికి మమతా బెనర్జీతో కలిసి పోరాడారు. దీదీ నేతృత్వంలోబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో సఫలీకృతమయ్యారు. నందిగ్రామ్‌తోపాటు సింగూర్ ఉద్యమాలు వామపక్ష ప్రభుత్వాన్ని బలహీనపరిచి 2011లో టీఎంసీ అధికారంలోకి రావడానికి సహకరించాయి. మమతా బెనర్జీ ప్రభుత్వంలో రవాణా, నీటిపారుదల, పర్యావరణ శాఖల మంత్రిగా సువేందు బాధ్యతలు నిర్వర్తించారు. మమతా బెనర్జీ ప్రధాన అనుచరుడిగా పార్టీలో రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

**2020లో టీఎంసీని వీడిన సువేందు**

కాలక్రమేణా మమతా బెనర్జీతో సువేందు అధికారికి విభేదాలు ఏర్పడ్డాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, దీదీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ పెత్తనం పెరగడం వంటి కారణాలతో సువేందు అధికారి 2020లో టీఎంసీని వీడారు. అదే ఏడాది అమిత్ షా సమక్షంలోబీజేపీలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో తనపై పోటీకి దిగిన సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 77 సీట్లకే పరిమితమైనా.. సువేందు అధికారి విజయం కమలం పార్టీకి బలాన్నిచ్చింది. ఆ తర్వాత ఆయన బెంగాల్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నందిగ్రామ్‌తో పాటు మమత బరిలో దిగిన భవానీపూర్ నుంచి కూడా సువేందు పోటీ చేశారు. రెండు చోట్లా గెలుపొందారు. తృణమూల్ బలాలు, బలహీనతలు తెలిసిన సువేందు అధికారి బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయం సాధించారు. తూర్పు మేదినీపూర్, నందిగ్రామ్‌లలో సువేందు కుటుంబానికి బలమైన పట్టు ఉంది. మమతా బెనర్జీ తరహాలోనే ఆయన తన పోరాట పంథా కొనసాగించారు. చొరబాట్లను వ్యతిరేకిస్తూ ఈ విషయంలో టీఎంసీ ప్రభుత్వ వైఖరిని అనేక సందర్భాల్లో ఎండగట్టారు. సీఎం రేసులో ఇంతకుముందు దిలీప్ ఘోష్, సమిక్ భట్టాచార్య, రూపాగంగూలీ సహా కొన్ని పేర్లు వినిపించినా సువేందు అధికారి వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గు చూపింది.

# డీఎంకే సంచలన నిర్ణయం- ఇండియా కూటమికి గుడ్‌బై

**హైదరాబాద్ పెన్ పవర్:** తమిళనాడులో కీలక రాజకీయ పరిణామం జరిగింది. ఇండియా కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. లోక్‌సభలో తాము కూర్చునే సీట్లను మార్చాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను డీఎంకే ఎంపీ కనిమొళి కోరారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తమ ఎంపీలు లోక్‌సభలో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి వీలవుతుందని తెలిపారు. మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెస్‌తో డీఎంకే పార్టీ పొత్తు ముగిసిపోయిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో డీఎంకే ఎంపీలు ఇకపై కాంగ్రెస్ ఎంపీల పక్కనే కూర్చోవడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. తన అభ్యర్థనను స్పీకర్ కార్యాలయం తగిన విధంగా పరిశీలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కనిమొళి లేఖ రాశారు. కాగా, విజయ్ టీవీకే పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ మద్దతు తెలపింది. దీంతో హస్తం పార్టీ, డీఎంకే సుదీర్ఘ పొత్తు బంధం ముగిసింది.

దశాబ్దాలుగా రాష్ట్రాన్ని రాజకీయంగా శాసిస్తున్న డీఎంకే, ఏఐఏడీఎంకేల గుత్తాధిపత్యానికి తెరదించుతూ, తన తొలి ఎన్నికల్లోనే విజయ్ నేతృత్వంలోని టీవీకే అదరగొట్టింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు 10 సీట్ల దూరంలోనే నిలిచింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు బలం సరిపోకపోవడంతో కాంగ్రెస్ మద్దతును విజయ్ కోరారు. వెంటనే కాంగ్రెస్ అధిష్ఠానం అప్రమత్తమైంది. టీవీకే పొత్తు విషయంలో నిర్ణ యం



తీసుకునే స్వేచ్ఛను తమిళనాడు రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌కు ఇచ్చింది. దీంతో టీవీకే- కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది.

**దశాబ్దాల బంధానికి కటీఫ్**

ఐదుగురు హస్తం పార్టీ ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ప్రకటిస్తూ లేఖలు సమర్పించారు. కాంగ్రెస్ ఇన్నాళ్లు ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న డీఎంకేను కాదని విజయ్‌కు మద్దతు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపర్చింది. అంతేకాదు ఈ మద్దతు కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే పరిమితం కాదని, భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది.

**'డీఎంకేకి కాంగ్రెస్ ద్రోహం చేసింది'**

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీపై డీఎంకే మండిపడింది. తమకు హస్తం పార్టీ ద్రోహం చేసిందని విరుచుకుపడింది. తమతో బంధానికి గుడ్‌బై చెప్పిన కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. డీఎంకే కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయని ఎద్దేవా చేసింది. కాంగ్రెస్ తన పాత రాజకీయ స్వభావాన్ని మార్చుకోలేదని ఆక్షేపించింది. తాజాగా కాంగ్రెస్‌తో తమ బంధం ముగిసినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో డీఎంకే ఎంపీ కనిమొళి తెలిపారు. అందుకే హస్తం పార్టీ ఎంపీల పక్క సీట్లలో తమ సభ్యులు కూర్చోరని పేర్కొన్నారు. డీఎంకే ఎంపీలకు ప్రత్యేక సీట్లను కేటాయించాలని కోరారు. మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తమకు సంఘీభావం సందేశం పంపినందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేశ్ యాదవ్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు.

**తమిళనాడుకు గవర్నర్ అవసరం లేదు : కనిమొళి**

అలాగే టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తమిళనాడు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ ఇబ్బందులు పెడుతున్నారని వచ్చిన ఆరోపణలపై అంతకుముందు డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. గవర్నర్ పదవిని తమ పార్టీ దీర్ఘకాలంగా వ్యతిరేకిస్తోందని పునరుద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితి రాజ్యాంగ ప్రక్రియలపై చాలా ప్రశ్నలను లేవనెత్తిందని అన్నారు. తమిళనాడుకు అస్సలు గవర్నర్ అవసరం లేదన్నారు. గవర్నర్ విషయంలో డీఎంకే వైఖరి ఎన్నడూ మారలేదని స్పష్టం చేశారు. ఏఐఏడీఎంకేకు డీఎంకే బయటి నుంచి మద్దతు ఇస్తోందన్న ఊహాగానాలను కూడా ఆమె తోసిపుచ్చారు.

# హిస్టరీ రిపీట్.. బెంగాల్ లో అధికార బదిలీ రక్తసిక్తమే



అధికార బదిలీ అనివార్యం. ఒక రోజు కాకపోతే మరో రోజు.. ఎన్ని దశాబ్దాలు తిరుగులేని అధికారాన్ని చెలాయించినా.. దానికి కాలం చెల్లే రోజు ఒకటి ఉంటుంది. అందుకు పశ్చిమ బెంగాల్ మినహాయింపు కాదు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నప్పటికి.. మరే రాష్ట్రంలోనూ లేని విధంగా పశ్చిమ బెంగాల్ లో అధికార బదిలీ ఎప్పుడు రక్తసిక్తమే అవుతుంది. కమ్యునిస్టులు సుదీర్ఘకాలం పాలించిన ఈ రాష్ట్రంలో ఈ దరిద్రపుగొట్టు సంప్రదాయం కొనసాగుతూ ఉంది. ఏళ్లకు ఏళ్లు అధికారంలో పాతుకుపోవటం.. తమ నుంచి అధికారం మరొకరికి చేతుల్లోకి వెళ్లటానికి అంగీకరించని అధికార పార్టీ.. కొత్తగా అధికారంలోకి వచ్చే పార్టీకి చెందిన వారు అప్పటివరకు తాము ఎదుర్కొన్న వేధింపులకు తగిన పాఠం చెప్పాలన్న అత్యుత్సాహం.. వెరసి పశ్చిమ బెంగాల్ లో రాజకీయ హింస పెద్ద ఎత్తున తెర మీదకు వస్తుంది.

ప్రతి ఎన్నికల తర్వాత ఇలాంటి పరిస్థితి అంతో ఇంతో ఉంటుంది. ఎప్పుడైతే.. అధికార బదిలీ ఒక పార్టీ నుంచి మరోపార్టీకి బదిలీ అయ్యే సమయంలో మాత్రం ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. చరిత్రను చూస్తే.. బెంగాల్ లో విషయంలో ఇదెంత నిజమన్నవి ఇట్టే అర్థమవుతుంది. 2011లో దగ్గర దగ్గర మూడున్నర దశాబ్దాల పాలన (సరిగ్గా చెప్పాలంటే 34 ఏళ్లు) అంతం చేస్తూ మమతా బెనర్జీ (టీఎంసీ) అధికారంలోకి వచ్చారు. ఆ సందర్భంగా చోటు చేసుకున్న హింస అంతా ఇంతా కాదు.

దశాబ్దాల తరబడి తమ చేతిలో ఉన్న అధికారం చేజారిపోవటాన్ని కమ్యునిస్టు నేతలు.. కార్యకర్తలు అస్సలు జీర్ణించుకోలేకపోయారు. అప్పట్లో టీఎంసీ.. సీపీఎం కార్యకర్తల మధ్య భీకర ఘర్షణలు చోటు చేసుకున్నాయి. రాజకీయ హత్యలు.. ఇళ్లను తగలబెట్టటం.. బాంబు దాడులు పెద్ద ఎత్తున జరిగాయి. ఈ హింస తీవ్రత ఎంతన్న దానికి నిదర్శనంగా అప్పటి గణాంకాల్ని చూస్తే ఇట్టే అర్థమవుతుంది. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో ప్రకారం 2011 ఎన్నికల సమయంలోనూ.. ఆ తర్వాత జరిగిన హింసలో సుమారు 50-60 మంది వరకు రాజకీయ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోతే.. దాడికి గురైన ఆస్తులు ఎన్నో రెట్లు ఎక్కువగా చెబుతారు.

ఈ రాజకీయ హింసను అదుపులోకి తీసుకురావటానికి దాదాపు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టింది.కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయిలో యంత్రాంగాన్ని చేతుల్లోకి తీసుకున్న తర్వాతే పరిస్థితి కుదుటపడింది. బెంగాల్ లో మాదిరే కేరళ లాంటి రాష్ట్రాల్లో రాజకీయ హింస ఉన్నప్పటికి.. బెంగాల్ లో పోలిస్తే మాత్రం చాలా తక్కువనే చెప్పాలి. మొదట్నించి బెంగాల్ లో పొలిటికల్ సెటప్ కాస్త భిన్నంగా ఉంటుంది. సామాన్యుడికి నిబంధనల ప్రకారం రావాల్సిన రేషన్ కార్డు సైతం రాజకీయ జోక్యంతోనే వస్తుంది. లేదంటే రాదు. అందుకే.. ఎవరైనా అధికార పార్టీ క్యాడర్ మీద ఆధారపడాల్సి వస్తుంది. అంతగా అధికారాన్ని ప్రదర్శించిన వారికి.. ఉన్నట్లుండి ఒక్కసారి ఎన్నికల ఫలితాలతో తమ ఉనికే లేకుండా పోయిందన్న వాస్తవాన్ని వారు జీర్ణించుకోలేని పరిస్థితి. అదే పెద్ద ఎత్తున హింసకు దారి తీస్తుందని చెబుతారు. దీనికి తోడు.. అధికారంలోకి వచ్చే పార్టీ కూడా.. అప్పటివరకు తమ ప్రత్యర్థి పార్టీలు పెట్టే ఇబ్బందులకు చెక్ చెప్పే సమయం వచ్చిందని చెలరేగిపోవటం కూడా రాజకీయ హింసకు కారణమవుతుంది.

మరో షాకింగ నిజం ఏమంటే.. బెంగాల్ లో కమ్యునిస్టుల కాలం నుంచి ఒక దరిద్రపు కల్చర్ మొదలైంది.అధికారమే బలంగా భావిస్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకే గుండాలు.. రౌడీలు షిఫ్ట్ అవుతారు. కమ్యునిస్టు కోటను బద్దలు కొట్టిన దీదీ చేతికి అధికారం రావటం అప్పట్లో నచ్చలేదు. కాలక్రమేణ.. తిరుగులేని అధికారాన్ని చెలాయిస్తున్న దీదీకి తాజాగా వెల్లడైన ఫలితాలు జీర్ణించుకోలేని పరిస్థితి. తమ బద్ధ శత్రువు విజయం సాధించిన వైనంతో ఇప్పుడు టీఎంసీ వర్సెస్ బీజేపీ మధ్య ప్రతీకార రాజకీయాలు మొదలయ్యాయి. అదే తాజా హింసకు కారణం. అందుకే అంటారు.. బెంగాల్ లో అధికార మార్పిడి అంటే.. అది రక్తసిక్తమే. ఆ మాటకు తగ్గట్లే ఇప్పటి పరిస్థితులు ఉన్నాయని చెప్పాలి.

# వైసీపీకి టచ్‌లో కొంత మంది ఎమ్మెల్యేలు.. నిజమేనా.. ?



ప్రస్తుతం కూటమిలో ఎమ్మెల్యేలుగా ఉన్న వారిలో కొంత మంది వైసీపీకి టచ్ లో ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇటీవల వైసిపి నాయకులు సైతం అవును... కొందరు టచ్ లో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఇది వాస్తవమేనా.. అసలు ఆ పరిస్థితి ఎందుకు వస్తుంది.. అనేది రాజకీయంగా ఆసక్తిగా మారింది. నిజానికి ఇలాంటి పరిస్థితి ఉంటుందని ఎవరూ ఊహించరు. కానీ రాష్ట్రంలో కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అలాంటి వారిని వైసిపి నాయకులు తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు అయితే చేస్తున్నారు. కానీ ఎవరూ ఈ విషయంలో బయటపడటం లేదు. వచ్చే ఎన్నికల నాటికి కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా వైసిపి చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలోనే ఇప్పుడు కొంత మంది ఎమ్మెల్యేలు తమ వైపు ఉన్నారని చెబుతుండడం ఆసక్తిగా మారింది. అయితే, ఇప్పటికిప్పుడు దీనివల్ల ఇటు కూటమికి వచ్చిన నష్టం కానీ అటు వైసిపికి వచ్చిన లాభంగానీ ఏమీ కనిపించడం లేదు. ఇది కేవలం ప్రచారం మాత్రమే. ఇది ఒక రకంగా ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న పరోక్ష వ్యతిరేక ప్రచారంగా కూడా పరిశీలకులు భావిస్తున్నారు.

తద్వారా సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని.. పాలనకు కూడా వ్యతిరేకంగా ఉన్నారని.. చెప్పడం ద్వారా ప్రభుత్వాన్ని పలుచన చేసే పరిస్థితి ఏర్పడుతుంది. అటు సీమ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకు కొంతమంది ఎమ్మెల్యేల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న మాట వాస్తవమే. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వారు అసంతృప్తితోనే ఉన్నారు. ఈ విషయంపై పార్టీలోనూ ప్రభుత్వంలోనూ చర్చ కూడా నడుస్తోంది. ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. బిజెపిలో ఆదినారాయణ రెడ్డి నుంచి జనసేనలో లోకం మాధవి వరకు కూడా చాలామంది అసంతృప్తితో ఉన్నారు.ఇక, టిడిపిలో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. అయితే, ఎప్పటికప్పుడు ఆయా పార్టీలు నేతలతో మాట్లాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని చక్కదిద్దుకునే దిశగా పని చేస్తున్నారు. కలివిడిగా ముందుకు సాగాలని చెబుతున్నారు. దీంతో తరచుగా వస్తున్న విభేదాలు ఒకింత సమస్యగా మారే పరిస్థితి ఏర్పడింది. కానీ, ఈ సమయంలోనే వైసీపీ ఇలాంటి నేతలను తమ వైపు ఉన్నారని చెప్పుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తుందన్న వాదన బలంగా వినిపిస్తోంది.

ఇది నిజం కాదని, కొంతమందిలో అసంతృప్తి ఉన్న మాట వాస్తవమేనని అయినంత మాత్రాన వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్టు కాదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఇక జనసేనలోనూ ఈ తరహా చర్చ నడుస్తున్నప్పటికీ ఎవరు పార్టీ వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. బిజెపిలో ఈ విషయంపై నాయకులు మౌనంగా ఉన్నారు. ముఖ్యంగా ఆదినారాయణ రెడ్డి వంటి సీనియర్ నాయకుడి వ్యవహారంలో ఎవరు మాట్లాడటం లేదు.

ఇక, ఉత్తరాంధ్రలో విష్ణుకుమార్ రాజు కూడా తీవ్ర అసంతృప్తి తో ఉన్న మాట వాస్తవమే. అయినప్పటికీ ఆయన పార్టీని వదిలి వెళ్లే టైపు నాయకుడు కాకపోవడం విశేషం. మొత్తంగా చూస్తే వైసిపి చేస్తున్న ఎమ్మెల్యేల ప్రచారం కేవలం రాజకీయం కోసమేనని స్పష్టమవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.

# మణుగూరులో మందుబాబు వీరంగం..
# తనిఖీ చేస్తున్న పోలీసులపై కత్తితో దాడికి యత్నం!



మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి రక్షణ కల్పించే పోలీసులపైనే కత్తితో దాడికి యత్నించడం అత్యంత బాధ్యతారాహిత్యం. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసేది ప్రజల భద్రత కోసమే అన్న విషయాన్ని మర్చిపోయి, ఒక సామాన్య తనిఖీని తన వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన విషయంగా భావించి కత్తి పట్టుకొని వీరంగం సృష్టించడం విచారకరం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, తొగ్గెడెంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా పెను కలకలం రేపుతోంది.

మణుగూరు మండలంలోని తొగ్గెడెం గ్రామంలో బుధవారం సాయంత్రం ఒక వింత, భయంకరమైన ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఉన్న ఒక వ్యక్తి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, వారిపై హత్యాయత్నానికి పాల్పడడం తీవ్ర చర్చకు దారితీసింది.

### అసలేం జరిగింది..?

పోలీసుల కథనం ప్రకారం ఘటన ఇలా సాగింది.. తొగ్గెడెం సమ్మక్క--సారలమ్మ దేవాలయం వద్ద పోలీసులు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం తాగి బైక్ పై వస్తుండగా పోలీసులు అతడిని ఆపి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారు. అందులో అతను మద్యం తాగినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు అతడిని మందలించి పంపించివేశారు.

### కత్తితో వచ్చి 'హీరోయిజం' పోలీసులపై దాడి యత్నం

మత్తులో ఉన్న సదరు వ్యక్తి తన ఇంటికి వెళ్లి కత్తితో తిరిగి మళ్లీ తనిఖీలు చేస్తున్న పోలీసుల వద్దకు వచ్చాడు. 'నన్నే ఆపుతారా? నాకే టెస్టులు చేస్తారా?' అంటూ కేకలు వేస్తూ పోలీసుల పైకి కత్తితో దూసుకెళ్లాడు. నడిరోడ్డుపై కత్తితో ఊగిపోతూ అక్కడున్న వారందరినీ భయభ్రాంతులకు గురిచేశాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అతని దాడి నుంచి తప్పించుకున్నారు.

### రిమాండ్‌కు నిందితుడు

పోలీసులపై దాడికి యత్నించిన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నం, విధులకు ఆటంకం కలిగించినందుకు అతనిపై కేసు నమోదు చేశారు. నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. మద్యం మత్తులో చేసే ఇలాంటి పిచ్చి పనులు చివరకు జైలు జీవితానికి దారితీస్తాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పోలీసులు తనిఖీలు చేసేది ప్రమాదాలను అరికట్టడానికే అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఈ కేసులో తనఖీలు చేసి 80 శాతం

రీడింగ్ చూపించినా కూడా మొదటి తప్పుగా భావించి విడిచిపెట్టారు. సరిగ్గా ఇంటికి పడుకోకుండా.. కత్తి తీసుకొని పోలీసులపైకే రావడం చూస్తుంటే అతని వ్యక్తిత్వం ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఏదో బయటపడ్డాం అని సంతోషించకుండా ఇలాంటి పని చేయడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని పోలీసులనే బెదిరించే స్థాయికి వెళ్లడం క్షమించరాని నేరం.

## ఎన్డీఏ నుంచి బయటకు వస్తేనే చర్చలు.. అన్నాడీఎంకేకు డీఎంకే షరతులు



తమిళనాడు రాజకీయ యవనికపై పెను మార్పులు సంభవించబోతున్నాయా? దశాబ్దాల కాలంగా కత్తులు దూసుకున్న ద్రావిడ దిగ్గజాలు ఒకే గొడుగు కిందకు చేరబోతున్నాయా? అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. డీఎంకే , అన్నాడీఎంకే మధ్య పొత్తు పొడవబోతోందన్న వార్తలు ఇప్పుడు కేవలం రాష్ట్ర స్థాయిలోనే కాక దేశవ్యాప్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనాన్ని సృష్టిస్తున్నాయి. తమిళనాడులో కరుణానిధి, జయలలిత కాలం నుంచి డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రాజకీయ వైరం ఉంది. అధికారం ఈ రెండు పార్టీల మధ్యే మారుతూ వస్తోంది. అయితే మారుతున్న కాలం, మారుతున్న రాజకీయ సమీకరణాలు ఇప్పుడు ఈ ఇద్దరు ప్రత్యర్థులను ఒక్కటి చేసే దిశగా అడుగులు వేయిస్తున్నాయి.

### ఎన్డీటీవీ కథనం సృష్టించిన సంచలనం

డీఎంకే వర్గాలు ఇటీవల నేషనల్ మీడియాతో పంచుకున్న కొన్ని అంశాలు ఈ చర్చలకు ఆజ్యం పోశాయి. ఒకవేళ అన్నాడీఎంకే గనుక బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి నుంచి శాశ్వతంగా బయటకు వస్తే వారితో కలిసి పనిచేయడానికి తమకు అభ్యంతరం లేదని డీఎంకే సంకేతాలిచ్చింది. అయితే దీనికి కొన్ని కఠినమైన షరతులను కూడా ముందుంచినట్లు సమాచారం. డీఎంకే ప్రస్తుత మిత్రపక్షాలైన వీసీకే , కమ్యూనిస్టు పార్టీలకు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించాలి. తాము ప్రభుత్వంలో నేరుగా చేరకుండా కేవలం బయటి నుంచి మద్దతు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు డీఎంకే వర్గాలు పేర్కొన్నాయి.

### టీవీకే ఎదుగుదల..అసలైన భయం?

తమిళ సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీకి రాష్ట్రంలో విపరీతమైన ఆదరణ లభిస్తోంది. భారీ బహిరంగ సభలతో విజయ్ తన రాజకీయ శక్తిని చాటారు. ఒకవేళ ఈ కొత్త శక్తి బలపడితే సాంప్రదాయ ద్రావిడ పార్టీల ఓటు బ్యాంకుకు గండి పడుతుందని అటు స్టాలిన్, ఇటు పళనిస్వామి ఇద్దరూ ఆందోళన చెందుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ 'మూడో శక్తి'ని అడ్డుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఈ రెండు పార్టీలు ఏకం కావాలని చూస్తున్నాయి.

### బీజేపీ వ్యూహాలకు చెక్ పెట్టే ప్రయత్నం

తమిళనాడులో పాగా వేయాలని చూస్తున్న బీజేపీ, అన్నాడీఎంకేతో పొత్తు ద్వారా క్రమంగా తన బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. అయితే రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరగడం వల్ల అన్నాడీఎంకే తన సొంత ఉనికిని కోల్పోతుందనే భయం ఆ పార్టీ నేతల్లో ఉంది. అందుకే బీజేపీని కాదని, ద్రావిడ భావజాలం ఉన్న డీఎంకేతో ఏదో ఒక రూపంలో అవగాహనకు రావడం మేలని అన్నాడీఎంకే నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

రాజకీయ విశ్లేషకుల ప్రకారం ఈ పొత్తు జరిగితే అది తమిళనాడు చరిత్రలోనే అతిపెద్ద మలుపు అవుతుంది. అయితే ఇందులో కొన్ని చిక్కులు కూడా ఉన్నాయి.. దశాబ్దాలుగా ఒకరిపై ఒకరు పోరాడిన కేడర్ ఈ పొత్తును ఎలా రిసీవ్ చేసుకుంటుంది అనేది ఒక పెద్ద ప్రశ్న. లెఫ్ట్ పార్టీలు , వీసీకే వంటి శక్తులు ఈ కొత్త సమీకరణాల్లో తమ స్థానం ఎక్కడో అని డైలమాలో ఉన్నాయి. "తమిళనాడు రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ఒకప్పుడు జయలలిత, కరుణానిధి మధ్య ఉన్న వ్యక్తిగత వైరం ఇప్పుడు లేదు. కాబట్టి రాజకీయ మనుగడ కోసం డీఎంకే-అన్నాడీఎంకే కలవడం అసాధ్యమేమీ కాదు." అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతానికి ఇవన్నీ ప్రాథమిక చర్చల దశలోనే ఉన్నప్పటికీ, ఈ వార్తలు తమిళనాడు ఓటర్లలో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ఇది కేవలం ఎన్నికల వ్యూహమా లేక నిజంగానే ద్రావిడ పార్టీలు ఏకమవుతాయా అనేది తెలియాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే. ఒకవేళ ఈ పొత్తు నిజమైతే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు రాజకీయం సరికొత్త రంగును పులుముకోవడం ఖాయం.

## కేరళ సీఎంగా కేసీ వేణుగోపాల్ 47 మంది ఎమ్మెల్యేల మద్దతుతో రేసులో ముందంజ!

పదేళ్ల నిరీక్షణ తర్వాత కేరళంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ (ఖణఖీ) భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు సీఎం అభ్యర్థి ఎంపిక ప్రక్రియ క్లైమాక్స్‌కు చేరుకోవడం ఆసక్తికరంగా మారింది. ఒకవైపు సీనియర్ నేత రమేష్ చెన్నితల, మరోవైపు ప్రజాదరణ ఉన్న వీడీ సతీశన్ రేసులో ఉన్నప్పటికీ, అధిష్టానానికి అత్యంత సన్నిహితుడైన కేసీ వేణుగోపాల్ వైపే మెజారిటీ ఎమ్మెల్యేలు మొగ్గు చూపడం విశేషం. ఏఐసీసీ ప్రతినిధులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ సేకరించిన అభిప్రాయాల్లో వేణుగోపాల్ కు స్పష్టమైన ఆధిక్యం లభించడంతో ఆయన ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో (మే 2026) కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 102 స్థానాల్లో ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. కేవలం కాంగ్రెస్ పార్టీయే 63 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠకు త్వరలోనే తెరపడనుంది.

### కేసీ వేణుగోపాల్‌కు క్లీన్ స్వీప్!


థియేటర్లలో క్లైమాక్స్ సీన్ లాగా సాగిన ఎమ్మెల్యేల అభిప్రాయ సేకరణలో కేసీ వేణుగోపాల్ అందరికంటే ముందు నిలిచారు. కాంగ్రెస్ గెలిచిన 63 మంది ఎమ్మెల్యేలలో దాదాపు 47 మంది కేసీ వేణుగోపాల్ ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నట్లు తెలుస్తోంది. సీనియర్ నేత రమేష్ చెన్నితలకు ఎనిమిది మంది, వీడీ సతీశన్‌కు ఆరుగురి ఎమ్మెల్యేల మద్దతు లభించినట్లు సమాచారం. ఏఐసీసీ పరిశీలకులు ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్ ఎమ్మెల్యేలతో వన్-టు-వన్ సమావేశాలు నిర్వహించి సిద్ధం చేసిన నివేదికను ఢిల్లీలో మల్లికార్జున ఖర్గేకు అందజేశారు.

### ముకుల్ వాస్నిక్ ఢిల్లీ పయనం.. లీకైన సమాచారం?

తిరువనంతపురంలో చర్చలు ముగించుకొని ముకుల్ వాస్నిక్ ఢిల్లీకి బయలుదేరినప్పుడు ఒక ఆసక్తికర దృశ్యం కనిపించింది. ఆయన చేతిలో ఉన్న మద్దతు పత్రాల కవరుపై, ఫైల్ పత్రాల్లో 'కేసీ వేణుగోపాల్' అనే పేరు స్పష్టంగా కనిపించడంతో, ఆయన ఎంపిక దాదాపు ఖాయమైందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆదివారం నాటికి హైకమాండ్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

### కేసీ ముందున్న సవాళ్లు


ఒకవేళ కేసీ వేణుగోపాల్ సీఎంగా ఎంపికైతే ఆయన కొన్ని సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆయన ఆలప్పుళా లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా ఉన్నారు. సీఎం అయితే ఆ ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఆయన ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కాబట్టి, సీఎంగా ప్రమాణం చేసిన ఆరు నెలల్లోగా ఏదైనా ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలి. పార్టీలోని సీనియర్ నేతలను కలుపుకొని వెళ్లడం, కూటమిలోని మిత్రపక్షాలను (ఐయూఎంఎల్ వంటివి) సంతృప్తి పరచడం ఆయన ముందున్న ప్రధాన సవాలు. రాహుల్ గాంధీకి అత్యంత నమ్మకస్తుడిగా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా (ఆర్గనైజేషన్) ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పిన కేసీ వేణుగోపాల్, ఇప్పుడు తన సొంత రాష్ట్రానికి బాస్ కాబోతున్నారు. దశాబ్ద కాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆయన నాయకత్వంలో కేరళను ఏ దిశగా నడిపిస్తుందో చూడాలి.



# బాదం పప్పులు.. ఇలా తిన్నారంటే బంపర్ బెనిఫిట్స్?


మనం సాధారణంగా బాదం పప్పులను నానబెట్టి తింటాము. బాదం పప్పులు మేధస్సును పెంచుతాయని మనందరికీ తెలుసు. అయితే, వీటిని తినే పద్ధతిలో చిన్న మార్పు చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే మీరు ఎప్పుడైనా ఉడకబెట్టిన లేదా బ్లాంచ్ చేసిన బాదం పప్పులు తిన్నారా..? దీని వల్ల కలిగే ప్రయోజనాలు, వాటిని తయారు చేసే విధానం గురించి ఇక్కడ ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. బాదంను పొట్టు తీసి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి. బ్లాంచ్డ్ బాదం అంటే ఏమిటి?: బాదం పప్పులను కొద్దిసేపు వేడి నీటిలో ఉడకబెట్టి, వాటి పొట్టును తొలగించడాన్నే బ్లాంచింగ్ అంటారు. ఈ పద్ధతి వల్ల బాదం పప్పులు మెత్తగా మారి, తినడానికి రుచిగా ఉంటాయి. బాదం పప్పులను ఉడకబెట్టడం వల్ల వాటిపై ఉండే పొట్టు సులభంగా విడిపోతుంది. ఈ పొట్టులో ఉండే టానిన్ అనే పదార్థం శరీరానికి పోషకాలు అందకుండా అడ్డుకుంటుంది. కాబట్టి బ్లాంచ్ చేసిన బాదం తినడం వల్ల శరీరానికి పూర్తిస్థాయిలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. మెరుగైన జీర్ణక్రియ: బాదం పొట్టులో ఉండే టానిన్లు జీర్ణక్రియకు ఆటంకం కలిగిస్తాయి. ఉడకబెట్టిన బాదం పొట్టు లేకుండా ఉండటం వల్ల కడుపులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా జీర్ణమవుతాయి. చిన్నపిల్లలు, వృద్ధులకు ఇది ఉత్తమమైన పద్ధతి. ఉడకబెట్టిన బాదం పప్పులు జీర్ణం కావడానికి చాలా సులభంగా ఉంటాయి, ముఖ్యంగా జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ఇది ఎంతో మేలు చేస్తుంది. పోషకాల శోషణ: పొట్టు తీసిన బాదం తినడం వల్ల అందులోని విటమిన్ ఇ, మెగ్నీషియం, ఆరోగ్యకరమైన కొవ్వులను శరీరం త్వరగా గ్రహిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి, రక్తపోటు నియంత్రణకు సహాయపడుతుంది. ఉడకబెట్టిన బాదంలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు పెరుగుతాయని, ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. వంటల్లో వినియోగం: బ్లాంచ్ చేసిన బాదంను మిక్సీ పట్టి బాదం పాలు లేదా స్వీట్లలో వాడటం వల్ల వంటకానికి మంచి రంగు, క్రీమీ టెక్స్చర్ వస్తుంది. నానబెట్టిన బాదం కంటే ఉడకబెట్టిన బాదం తింటే బాదంలోని అసలైన శక్తి శరీరానికి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. మీరు బరువు తగ్గాలనుకున్నా లేదా మెదడు చురుగ్గా ఉండాలన్నా, ఈ పద్ధతిని ప్రయత్నించి చూడండి. తయారు చేసే విధానం: ఒక పాత్రలో నీటిని బాగా మరిగించండి. అందులో బాదం పప్పులను వేసి సరిగ్గా 60 నుండి 90 సెకన్ల పాటు ఉంచండి. వెంటనే వాటిని వడకట్టి, ఐస్ వాటర్ లేదా చల్లటి నీటిలో వేయండి. ఇప్పుడు మీ వేళ్లతో నొక్కితే పొట్టు సులభంగా వచ్చేస్తుంది.

# అల్జీమర్స్ ముప్పు ఆడవారికే ఎందుకు ఎక్కువ?



వయసు పైబడిన వారిలో కనిపించే అతిపెద్ద ఆరోగ్య సమస్య అల్జీమర్స్ అయితే, ఈ వ్యాధి పురుషుల కంటే మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తుండటం ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అల్జీమర్స్ బాధితుల్లో మూడింట రెండు వంతులు మహిళలే ఉండటం గమనార్హం. అసలు దీనికి కారణాలు ఏంటి? సైన్స్ ఏం చెబుతోంది? మహిళల్లో హార్మోన్ల మార్పులు అల్జీమర్స్ ముప్పును పెంచుతాయి. ముఖ్యంగా మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పడిపోతాయి. మెదడు కణాలను రక్షించడంలో ఈస్ట్రోజెన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ తగ్గడం వల్ల మెదడులో మార్పులు సంభవించి మతిమరుపుకు దారితీసే అవకాశం ఉంది. కొన్ని ప్రత్యేకమైన జన్యువులు మహిళలపైనే ఎక్కువ ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా ంఖాఇ-4 అనే జన్యువు ఉన్న మహిళల్లో, అదే జన్యువు ఉన్న పురుషుల కంటే అల్జీమర్స్ వచ్చే రిస్క్ చాలా ఎక్కువగా ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. సాధారణంగా పురుషుల కంటే మహిళలు ఎక్కువ కాలం జీవిస్తారు. అల్జీమర్స్ అనేది వయసుతో పాటు పెరిగే వ్యాధి. మహిళలు ఎక్కువ కాలం జీవించడం వల్ల వృద్ధాప్యంలో ఈ వ్యాధి బారిన పడే అవకాశాలు కూడా సహజంగానే పెరుగుతున్నాయి. మహిళల మెదడులో గ్లూకోజ్ వినియోగం, శక్తి ఉత్పత్తి ప్రక్రియలు పురుషుల కంటే భిన్నంగా ఉంటాయి. మెనోపాజ్ దశలో మెదడుకు అందే శక్తి తగ్గడం వల్ల అమిలాయిడ్ ప్లాక్స్ వంటి వ్యర్థాలు మెదడులో పేరుకుపోయి జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. అల్జీమర్స్ నుంచి తప్పించుకోవడానికి లేదా దాని తీవ్రతను తగ్గించడానికి నిపుణులు కొన్ని సూచనలు చేస్తున్నారు.దీనికోసం సరైన ఆహారం అవసరమని అంటున్నారు.మెదడు పనితీరును మెరుగుపరిచే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ఆకుకూరలు తీసుకోవాలి.శారీరక శ్రమ మెదడుకు రక్త ప్రసరణను పెంచుతుంది.సుడోకు, పజిల్స్ పూర్తి చేయడం, కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మెదడును యాక్టివ్‌గా ఉంచాలి.డాక్టర్ల సలహాతో మెనోపాజ్ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అల్జీమర్స్ అనేది కేవలం వృద్ధాప్య సమస్య మాత్రమే కాదు, మహిళల విషయంలో ఇది హార్మోన్లు మరియు జన్యువుల కలయిక. అందుకే మహిళలు 40 ఏళ్ల నుంచే తమ మెదడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం.

# టీ ఇలా తాగుతున్నారా?



చాలామందికి ఉదయం నిద్రలేవగానే వేడివేడి టీ కప్పుతో రోజును ప్రారంభించడం ఒక అలవాటు. ఆ ఛాయ్ పడకపోతే ప్రాణం లేవదని, బుర్ర పనిచేయదని అంటుంటారు. అయితే, పరగడుపున టీ తాగడం వల్ల మీ శరీరంలో కొన్ని ప్రతికూల శారీరక మార్పులు సంభవిస్తాయని మీకు తెలుసా? ఖాళీ కడుపుతో టీ తాగడం అనేది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు, అది మీ జీర్ణవ్యవస్థను దెబ్బతీసే ప్రమాదకరమైన సంకేతం కూడా కావచ్చు. టీలో ఉండే కెఫీన్ శరీరానికి తక్షణమే ఉత్సాహాన్ని ఇస్తుందని మనం భావిస్తాం. కానీ, పరగడుపున దీనిని తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ స్రావం ఒక్కసారిగా పెరుగుతుంది. దీనివల్ల అజీర్ణం, ఛాతీలో మంట మరియు కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ అలవాటును దీర్ఘకాలం పాటు కొనసాగిస్తే, కడుపు లోపల ఉండే సున్నితమైన పొర దెబ్బతిని, కడుపులో అల్సర్లు వచ్చే ప్రమాదం కూడా ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డీహైడ్రేషన్: రాత్రంతా నిద్రపోయి ఉదయం లేవగానే మన శరీరం సహజంగానే కొంత డీహైడ్రేషన్‌కు గురై ఉంటుంది. టీకి మూత్రవిసర్జనను ప్రేరేపించే గుణం ఉండటం వల్ల, ఖాళీ కడుపుతో దీనిని తాగినప్పుడు శరీరంలోని ద్రవాలు మరింత తగ్గిపోతాయి. దీనివల్ల రోజు మొదట్లోనే తీవ్రమైన అలసట, నీరసం మరియు తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. చాలామంది తమకు టీ తాగకపోవడం వల్ల తలనొప్పి వస్తుందని భావిస్తారు, కానీ వాస్తవానికి టీ వల్ల కలిగే డీహైడ్రేషన్ కూడా ఒక కారణం కావచ్చు. ఉదయాన్నే లేవగానే టీకి బదులుగా ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగడం అత్యంత ఉత్తమమైన అలవాటు. నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి మరియు జీర్ణవ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఒకవేళ మీరు టీ తాగాలనుకుంటే, ఏదైనా అల్పాహారం లేదా భోజనం చేసిన తర్వాత తీసుకోవడం సురక్షితం. అప్పుడు ఆహారం కడుపులో ఉండటం వల్ల టీలోని కెఫీన్ నేరుగా కడుపు గోడలపై ప్రభావం చూపదు. చిన్నపాటి మార్పులే పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తాయి. టీలో అల్లం లేదా యాలకులు వంటి సహజ పదార్థాలు చేర్చుకోవడం మంచిదే అయినప్పటికీ, అది పరగడుపున తాగకపోవడమే శ్రేయస్కరం. ఉదయాన్నే నీటితో పాటు కొన్ని నానబెట్టిన బాదం పప్పులు లేదా వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల మీ శరీరానికి తగిన పోషణ లభిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం మీ ఉదయపు అలవాట్లను ఒక్కసారి పునరాలోచించుకోండి.

# దానిమ్మ తొక్కలను చెత్తలో పడేస్తున్నారా?



ఆయుర్వేదం ప్రకారం ప్రకృతిలో దొరికే ప్రతి వస్తువు ఒక ఔషధమే. ఈ క్రమంలో దానిమ్మ పండును పోషకాల గని అని పిలుస్తాం. కానీ పండు కంటే దాని తొక్కలోనే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు, మినరల్స్ ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. సాధారణంగా మనం దానిమ్మ పండును తిని, దాని తొక్కలను వేస్ట్ అని భావించి చెత్తబుట్టలో పారేస్తుంటాం. కానీ ఆయుర్వేదం, ఆధునిక పోషకాహార నిపుణుల ప్రకారం.. పండు కంటే దానిమ్మ తొక్కలోనే అత్యధిక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. ఇందులో ఉండే ఫినోలిక్ ఆమ్లం, ఫ్లేవనాయిడ్లు, టానిన్లు, యాంటీఆక్సిడెంట్లు మన శరీరానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెరిసే చర్మం కోసం సహజమైన ఫేస్ ప్యాక్: ముఖంపై మొటిమలు, నల్లటి మచ్చలు లేదా గుల్లలతో బాధపడేవారికి దానిమ్మ తొక్క ఒక వరప్రసాదం. ఎండిన దానిమ్మ తొక్కల పొడిని కొద్దిగా గులాబీ నీటితో కలిపి పేస్ట్‌లా చేయండి. ఈ ప్యాక్‌ను వారానికి రెండుసార్లు ముఖానికి రాసుకుంటే, చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశించి, చర్మం కాంతివంతంగా మారుతుంది. ఇది రసాయనాలు లేని సహజమైన సౌందర్య సాధనం. కడుపు సమస్యలకు చెక్: వేసవి కాలంలో వేధించే విరేచనాలు లేదా రక్తవిరేచనాల వంటి సమస్యలకు దానిమ్మ తొక్క పొడి అద్భుతంగా పనిచేస్తుంది. గ్లాసు మజ్జిగలో దానిమ్మ తొక్కల పొడిని, కొద్దిగా వేయించిన జీలకర్ర పొడిని కలిపి తాగాలి. ఇది కడుపులోని హానికరమైన బ్యాక్టీరియాను చంపి, పేగుల వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను సమతుల్యం చేయడంలో ఇది కీలకంగా మారుతుంది. జుట్టు రాలడం - చుండ్రుకు పరిష్కారం: దానిమ్మ తొక్కలు జుట్టు కుదుళ్లను బలపరుస్తాయి. వీటిని జుట్టుకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గడమే కాకుండా చుండ్రు సమస్య నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. మొలల సమస్యకు ఆయుర్వేద విరుగుడు: మలబద్ధకం, మొలల సమస్యతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణుల సలహా మేరకు దానిమ్మ పొడిని మజ్జిగతో కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది.

# ఐపీఎల్‌లో భారీ మార్పులు.. 2028 నుంచి 94 మ్యాచ్‌ల మెగా టోర్నీ!

- 2028 నుంచి ఐపీఎల్‌ను 94 మ్యాచ్‌లకు విస్తరించాలని బీసీసీఐ ప్రణాళిక
- 10 జట్లకు పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను తిరిగి ప్రవేశపెట్టే యోచన
- కొత్త జట్లను చేర్చే ఆలోచన లేదన్న ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్
- టోర్నీ మధ్యలో తగ్గుతున్న ఆసక్తిని నిలబెట్టి, అభిమానులకు స్పష్టత ఇవ్వడమే లక్ష్యం
- ఈ ప్రణాళిక అమలుకు ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో ప్రత్యేక విండో అవసరం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్ స్వరూపాన్ని సమూలంగా మార్చేందుకు బీసీసీఐ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 2028 సీజన్ నుంచి టోర్నీలో మ్యాచ్‌ల సంఖ్యను ఏకంగా 94కి పెంచాలని, పది జట్లకు పూర్తిస్థాయిలో హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పు ద్వారా టోర్నీని మరింత ఆకర్షణీయంగా, అభిమానులకు మరింత సులభంగా అర్థమయ్యేలా చేయాలన్నది బోర్డు ప్రధాన ఉద్దేశం.

**పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్ దిశగా అడుగులు**

ప్రస్తుతం ఐపీఎల్‌లో 10 జట్లు ఉన్నప్పటికీ, 'వర్చువల్ గ్రూప్' విధానం అమలవుతోంది. దీనివల్ల ప్రతి జట్టూ అన్ని జట్లతో రెండేసి సార్లు తలపడటం లేదు. ఈ గందరగోళానికి తెరదించి, పాత పద్ధతిలో ప్రతి జట్టూ మిగిలిన తొమ్మిది జట్లతో రెండేసి మ్యాచ్‌లు (ఒకటి స్వదేశంలో, మరొకటి ప్రత్యర్థి గడ్డపై) ఆడేలా కొత్త ఫార్మాట్‌ను తీసుకురావాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ విధానంలో ప్రతి జట్టు లీగ్ దశలో 18 మ్యాచ్‌లు ఆడుతుంది. దీంతో టోర్నీ మొత్తం మ్యాచ్‌ల సంఖ్య ప్రస్తుత 74 నుంచి 94కి పెరుగుతుంది. ఈ ప్రణాళికలను ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్వయంగా ధ్రువీకరించారు.

**కొత్త జట్లు లేవు.. నాణ్యతే ముఖ్యం: అరుణ్ ధుమాల్**

మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, కొత్త ఫ్రాంచైజీలను చేర్చే ఆలోచన లేదని అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. "ప్రతి జట్టుకు సమానంగా హోమ్, అవే మ్యాచ్‌లు కల్పించాలంటే, మనం 74 నుంచి 94 మ్యాచ్‌ల వరకు వెళ్లవచ్చు. అయితే, జట్ల సంఖ్యను మాత్రం పదికి పరిమితం చేస్తాం" అని ఆయన వివరించారు. టోర్నీలో నాణ్యతను కాపాడటం, దేశీయ ప్రతిభావంతుల కొరత ఏర్పడకుండా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**అసలు సవాల్ ఐసీసీ క్యాలెండరే**

ఈ ప్రణాళిక అమలుకు అతిపెద్ద అడ్డంకి ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ). 2027 వరకు ఉన్న ప్రస్తుత క్యాలెండర్‌లో 94 మ్యాచ్‌ల టోర్నీకి సరిపడా సమయం లేదు. ఈ అదనపు 20 మ్యాచ్‌ల కోసం సుమారు మూడు వారాల సమయం అదనంగా అవసరమవుతుంది. అందువల్ల తదుపరి ఐసీసీ సైకిల్‌లో ఐపీఎల్ కోసం ప్రత్యేకంగా రెండున్నర నెలల విండోను సాధించడంపై బీసీసీఐ దృష్టి సారించనుంది.

**ఆసక్తి తగ్గకుండా చూసేందుకే ఈ మార్పులు**

గత కొన్ని సీజన్లుగా టోర్నీ మధ్య భాగంలో ("మిడ్-లీగ్ ఫెటీగ్") ప్రేక్షకుల్లో ఆసక్తి కొద్దిగా తగ్గుతున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. గ్రూపుల విధానంలోని పాయింట్ల పట్టిక గందరగోళంగా ఉండటమే దీనికి కారణమని భావిస్తున్నారు. అదే 'ఫుట్‌బాల్ తరహా' సింగిల్ లీగ్ టేబుల్ అయితే, ప్రతి మ్యాచ్‌కూ ప్రాధాన్యం పెరుగుతుంది. అభిమానులు చివరి వరకు ఆసక్తిగా టోర్నీని అనుసరిస్తారు. ఈ వ్యూహాత్మక మార్పు వాణిజ్యపరంగా కూడా ప్రసారకర్తలకు, వాటాదారులకు భారీ ప్రయోజనాలు చేకూరుస్తుందని బీసీసీఐ అంచనా వేస్తోంది.

# చాహల్ వేపింగ్ ఎఫెక్ట్: అర్ష్ దీప్ సింగ్‌కు బీసీసీఐ షాక్




**హైదరాబాద్ పెన్ పవర్:** పంజాబ్ కింగ్స్ ఫాస్ట్ బౌలర్ అర్ష్ దీప్ సింగ్ కు బీసీసీఐ షాకిచ్చింది. యజువేంద్ర చాహల్ వేపింగ్ ఎఫెక్ట్.. అర్ష్ దీప్ పై పడింది. ఫ్లైట్ లో చాహల్ వేపింగ్ (దమ్ము కొట్టడం) చేస్తూ వీడియోలో పట్టుబడటం ఎంత వైరల్ గా మారిందో తెలిసిన విషయమే. ఈ వ్యవహారంపై చాలా వరకు విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో.. వ్లాగింగ్ ఆపేయాలంటూ అర్ష్ దీప్ కు బీసీసీఐ వార్నింగ్ ఇవ్వడం హాట్ టాపిక్ గా మారింది. దీనికి కారణం అర్ష్ దీప్ వ్లాగ్ వీడియోలే. జనరల్ గా అర్ష్ దీప్ వీడియోస్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుండటం అందరికీ తెలిసిందే. అయితే ఎప్పటిలాగే వ్లాగింగ్ చేస్తండగా.. అందులో చాహల్ వేపింగ్ చేస్తున్న విజువల్స్ బయటపడ్డాయి. ఇది చూస్తుండగా దేశ వ్యాప్తంగా వైరల్ గా మారటంతో .. బీసీసీఐ ఈ ఇష్యూలోకి ఎంట్రీ ఇచ్చింది. టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో వ్లాగింగ్ కు దూరం ఉండాలని అర్ష్ దీప్ కు బీసీసీఐ సూచించింది. ఈ వ్లాగింగ్ వల్లనే లేని పోని పర్సనల్ విషయాలు, సీక్రెట్ మ్యాటర్స్, కొన్నిసార్లు వివాదాస్పద అంశాలు బయటపడుతున్నాయి. ఆటగాళ్ల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో వ్లాగింగ్ ఆపేస్తేనే బెటర్ అని చెప్పింది. 2026 ఐపీఎల్ లో వేపింగ్ వ్యవహారం ఇది మొదటిది కాదు. రాజస్తాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ కూడ వేపింగ్ చేస్తూ కనిపించాడు. చాహల్ విమానంలో చేస్తే.. పరాగ్ ఏకంగా స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్ లో దమ్ము గుంజుతూ కనిపించాడు. ఈ వ్యవహారంలో రియాన్ పరాగ్ కు 25 శాతం మ్యాచ్ లో కోత విధించారు.

# బెంగళూర్ టాప్2 ఆశలకు గండి పడ్డట్లేనా..!

## క్వాలిఫైర్ 1 గా నిలవాలంటే ఆర్సీబీ ముందున్న ఆప్షన్స్ ఏంటి..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్-2026 లో అందరి కంటే మంచి ఆరంభంతో మొదలు పెట్టి ఈసారి కూడా కప్పు నమ్దే.. అని ఫ్యాన్స్ అనుకునేలా వీరవిహారం చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్.. కీలక దశలో ఢీలా పడుతోంది. టాప్2 ప్లేస్ లపై కన్నేసిన ఆర్సీబీ మొన్నటి వరకు అది మెయింటైన్ చేస్తూ వచ్చింది. కానీ ఆర్సీబీ ఆశలకు గండి కొడుతూ గురువారం (మే 07) లక్నో పెద్ద షాకే ఇచ్చింది. ఎలిమినేట్ అవుతుందనుకున్న లక్నో.. ఆర్సీబీకి కొత్త సవాళ్లను తెచ్చిపెట్టింది.

ఐపీఎల్ లో మొదటి నాలుగు మ్యాచ్ లు గెలిచి బెస్ట్ ఫామ్ లో ఉన్నట్లు కనిపించిన ఆర్సీబీ.. టాప్ 2 ఆశలు గల్లంతయ్యే పరిస్థితి వచ్చేలా కనిపిస్తోంది. లక్నోతో ఓటమితో పాయింట్స్ టేబుల్ లో 3వ స్థానానికి పడిపోయింది. అదే సమయంలో పై రెండు స్థానాలను హైదరాబాద్, పంజాబ్ ఆక్యుపై చేసుకున్నాయి. లీగ్ దశలో బెంగళూర్ కు ఇంకా నాలుగు మ్యాచ్ లు మిగిలే ఉన్నాయి. ఈ 4 గేమ్స్ లో హైదరాబాద్, పంజాబ్ లను కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే ఈ రెండు టీమ్స్ పైన గెలిస్తే క్వాలిఫైర్ 1 ఆశలు సజీవంగా ఉంటాయి. కానీ ఓడిపోతే మొత్తానికే మోసం వచ్చే పరిస్థితి లేకపోలేదు. టాప్ 4 స్థానం కూడా ఆర్సీబీకి కష్టతరమయ్యే పరిస్థితి ఉంటుంది. సో ఇలాంటి టైమ్ లో ఆర్సీబీ ప్లే-ఆఫ్ అవకశాలు ఎలా ఉన్నాయో చూద్దాం:

**కేస్ 1:**

ఒకవేళ ఆర్‌సిబి మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో (ముంబై, కోల్ కతా, పంజాబ్, హైదరాబాద్ లతో) అన్నింటిలోనూ గెలిస్తే, 20 పాయింట్లతో దాదాపుగా టాప్-2 స్థానాన్ని ఖాయం చేస్తుంది.

**కేస్ 2:**

ఒకవేళ ఆర్‌సిబి తమ మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో మూడింటిలో గెలిస్తే, 18 పాయింట్లు పొందుతుంది. ప్రస్తుతం ఉన్న రన్ రేట్ (౦1.234)ను అలాగే కొనసాగిస్తే.. అది ప్లస్ పాయింట్ అవుతుంది. ఒకవేళ ఎస్‌ఆర్‌హెచ్ లేదా పిబికెఎస్ లాంటి టీమ్స్ కూడా 18 పాయింట్లే పొందితే.. రన్ రేట్ కారణంగా మిగతా జట్లకంటే పై స్థానంలో ఉంటుంది. ఇది జరగాలంటే హెడ్-టు-హెడ్ మ్యాచ్‌లలో ఎస్‌ఆర్‌హెచ్ లేదా పిబికెఎస్‌ను తప్పక ఓడించాలి.

**కేస్ 3:**

ఒక వేళ ఆర్సీబీ 16 పాయింట్లతో లీగ్ దశను ముగిస్తే.. టాప్-టూ స్థానం కష్టతరమవుతుంది. అది ఇతర ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ =జదీ తమ చివరి నాలుగు లీగ్ మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో గెలిస్తే, రెండవ స్థానంలో లేదా అంతకంటే మెరుగైన స్థానంలో నిలవాలంటే, ూ=ఎ మిగిలిన మూడు మ్యాచ్‌లలో కనీసం రెండింటిలో ఓడిపోవాలి. లేదా ్రాదీఖం మిగిలిన నాలుగు మ్యాచ్‌లలో కనీసం మూడింటిలో ఓడిపోవాలి. దీనికి తోడు రాజస్థాన్, గుజరాత్ (ప్రస్తుతం 12 పాయింట్లతో ఉన్నవి) తమ మిగిలిన మ్యాచ్‌లలో రెండింటి కంటే ఎక్కువ గెలవకూడదు. ఇంత గందరగోళం లేకుండా టాప్ 2 లో ఉండాలంటే.. =జదీ తమ రెండు మ్యాచ్‌లలో గెలవాలి. భారీ నెట్ రన్ రేట్ (చీ==) మెయింటైన్ చేస్తే.. మరో మూడు మ్యాచ్‌లలో గెలిస్తే, 18 పాయింట్లతో ఉన్న ఏ టీమ్ నైన అధిగమించి టాప్ 2కి వెళ్లడం ఈజీ. అలా కాకుండా ఓటమి చవిచూస్తే.. పాయింట్స్ టేబుల్ లో ఎలిమినేటర్ దశలో మూడు లేదా నాలుగో స్థానంలో సరిపెట్టుకోవాల్సి వస్తుంది. .

# ఆ స్టార్ డైరెక్టర్ మైండ్ లో మహేష్-ప్రభాస్!

టాలీవుడ్ లో మల్టీస్టారర్ చిత్రాలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఇద్దరు అగ్ర హీరోలు ఒకే స్క్రీన్‌పై కనిపిస్తే ఆ సందడే వేరు. తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ డిస్కషన్ ఫిల్మ్ సర్కిల్స్ లో షురూ అయింది. స్టార్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి టాలీవుడ్ ఇద్దరు దిగ్గజాలైన సూపర్ స్టార్ మహేష్ - రెబల్ స్టార్ ప్రభాస్‌లతో భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ ప్లాన్ చేయాలని ఒక డ్రీం ఉంది అంట. ఇద్దరి గ్లోబల్ ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఓ యూనివర్శల్ కాన్సెప్ట్ ను తెరకెక్కించా లనుకుంటున్నట్లు తెలిసింది.





వివరాల్లోకి వెళ్తే.. వంశీ పైడిపల్లికి మహేష్ -మహర్షి- వంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన ట్రాక్ రికార్డ్ ఉంది. అలాగే ప్రభాస్‌తో మంచి అనుబంధం ఉంది. ఇద్దరి ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని ఓ పవర్‌ఫుల్ లైన్ సిద్ధం చేసాడుట వంశీ. ప్రస్తుతం మహేష్ , రాజమౌళి దర్శకత్వంలో -వారణాసి- లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదల తర్వాత మహేష్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందని వంశీ కూడా ప్రీపేర్డ్ గా ఉన్నారు. ఈ సినిమా అనంతరం మహేష్ గ్లోబల్ స్టార్ గా అవతరిస్తారని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటికే -కల్కి 2898 ఏడీ-తో గ్లోబల్ ఇమేజ్ దక్కించకున్నారు. తదుపరి రాబోయే సినిమాలతో గ్లోబల్ మార్కెట్‌లో సత్తా చాటడానికి రెడీగా ఉన్నారు. -బాహుబలి- లాంటి విజయం అతడిని ఇప్పటికే ఆ రేంజ్ కు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో వంశీ ఇద్దరి ఇమేజ్ ను, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వంశీ అడ్వాన్స్ గా ఆలోచిస్తున్నట్లు కనిపిస్తోంది. ఏఐ రాజ్యం ఏలక ముందే? అదే కాన్సెప్ట్ ను తీసుకుని -మహర్షి- చిత్రాన్ని వంశీ చేసిన సంగతి తెలిసిందే. అప్పుడు ఏఐ గొప్పతనం పెద్దగా తెలియలేదు. కానీ నేడు ఏఐ ఎంతగా వినియోగంలో ఉందో తెలిసిందే.ఇలాంటి కాన్సెప్ట్ ను ఎంతో సెన్సిటివ్ గా డీల్ చేసి బ్లాక్ బస్టర్ ఇచ్చాడు. ఇలాంటి అంశాల్ని డీల్ చేయడంలో వంశీ స్పెషలిస్ట్ అనొచ్చు. ఈ నేపథ్యంలో ఇద్దరు గ్లోబల్ స్టార్లను లైన్ లో పెడుతున్నాడంటే? స్టోరీ లైన్ యూనిక్ గానే ఉంటుంది. ఆ సినిమా మార్కెట్ వందల కోట్లలో కాదు. వేల కోట్లలో ఉంటుందనడంలో సందేహం లేదు.వంశీ పైడిపల్లి గతంలో -ఊపిరి- వంటి సినిమాలతో మల్టీస్టారర్ చిత్రాలను ఎంత హుందాగా డీల్ చేసారో తెలిసిందే. ఇద్దరు అగ్ర హీరోల మధ్య ఇగో సమస్యలు రాకుండా ఇద్దరి పాత్రలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ కథను నడపడంలో ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.ఈ నేపథ్యంలో మహేష్ క్లాస్ అండ్ స్టైలిష్ లుక్, ప్రభాస్ మాస్ అండ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌ను ఒకే ఫ్రేమ్‌లో ప్రత్యేకంగా డిజైన్ చేయగల దర్శకుడతడు. స్టోరీ ఒకే అయినా? ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చడానికి చాలా సమయం అవకాశం ఉంది. ప్రస్తుతం వంశీ పైడిపల్లి బాలీవుడ్ లో సల్మాన్ ఖాన్ హీరోగా ఓ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. అది పూర్తయిన తర్వాత ఈ డ్రీం ప్రాజెక్ట్ ఎమన్నా ముందుకు తీసుకువెళ్తాడేమో చూద్దాం.



సొగసైన పింక్ చీర లుక్‌లో మాళవిక సి మీనన్ స్టన్స్



జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఫ్లాష్ ట్రెండ్‌ను నాశనం చేసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965